సరకుల వెంటనే డిలివరీ చేయుటకు పూచీ పడెదము
"ARULMART" ఆఫీసు ఫోన్ : 21807 నివాసం : 62809
మోతీబాబా ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్
హెడ్ ఆఫీసు : పరిదా ముత్తియప్పన్ వీధి, మద్రాసు-1.
తిరుచ్చి, దిండిగల్ మీదగా మధురకు ప్రతిదినం పార్సిల్ సర్వీసు
బ్రాంచీలు : తిరుచ్చి, దిండిగల్ & మధుర.
సరసమైన రేట్లు. త్వరితమైన సేవ.
ప్రొప్రయిటర్లు : జ్యోతి వేస్ట్ పేపర్ కంపెనీ

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 47 సంచిక 144

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

గురువారం 25-8-1960 x x x THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కుష్ఠు సమస్త మహావ్యాధులకు
మొదటినెలలోనే 40% నివారణ! బొల్లికి కూడ గ్యారంటీ!!!
మాలెప్సిన్ అమోఘజౌషధం
వివరములకు:- గ్రంథేరఘురామ గుప్త, అమర జ్యోతి ఫార్మాడక్ట్స్, మార్కాపురము. - కర్నూలు జిల్లా.

రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల మధ్య రాజీ సాధించేందుకు మరొక ప్రయత్నం

ఉపముఖ్యమంత్రికి అధికారమిస్తూ ఉభయపక్షాల నాయకుల నిర్ణయం

అవసరమైతే మంత్రివర్గంలో మార్పులు చేయవచ్చని శ్రీ రంగారెడ్డి అభిప్రాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 24: సామరస్యసాధనకు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ జరిపిన సంభాషణలు ఎక్కడైతే విఫలమయ్యాయో అక్కడనుంచి అందుకొని మళ్లీ రాజీకి యత్నించవలసిందిగా నిన్న ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డికి కొందరు కాంగ్రెసువాదులు అధికారమిస్తూ తీర్మానించారు.

ఉభయవర్గాలకుమధ్య రాజీ సాధించడానికి ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులను, పీలీఖానాలోని "శ్రీసదన్"లో నిన్న సాయంత్రం ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి కొంతమందిని సమావేశపరచారు.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, వైద్యశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు, లఘుపరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, డాక్టరు మర్రిచెన్నారెడ్డి, వల్లూరి బసవరాజు, కె. వి. నరసింగరావు, పి. వి. నరసింగరావు, బొమ్మకంటి సత్యనారాయణరావు, అల్లూరి బాపినీడు ప్రభృతులు హాజరయ్యారు.

మొదట ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి క్రిందటిరోజున డా. చెన్నారెడ్డి నివాసంలో జరిగిన సమావేశములను సమీక్షిస్తూ రాష్ట్రంలో ఇప్పుడు ఎక్కడచూసినా వర్గాలు తరచక పంటలు లేకపోయేపరిస్థితి కనిపిస్తోందనీ, ఇట్టి గడ్డుపరిస్థితిలో కాంగ్రెసువాదులు ఒక్కతాటిపై నడచి వ్యవహరించకపోతే రాష్ట్రశ్రేయస్సు ప్రజల శ్రేయస్సు దెబ్బతింటుందని సెలవు ఇచ్చారట.

శ్రీ రంగారెడ్డి ప్రసంగములో ఇంకా ఈ భావాలను వెల్లడించినట్లు తెలుస్తోంది:—"మనము కష్టపడి త్యాగాలు చేసి స్వాతంత్ర్యము తెచ్చుకున్నాము కాని దేశ్రేయస్సు, ప్రజల క్షేమమునే ప్రధానముగా దృష్టిలో పెట్టుకొనవలసినంతగా పెట్టుకోవడము లేదు. మనము వ్యక్తులకు గులాములము దాసులము కాకూడదు. కాంగ్రెసువర్గాలలో తగాదాలువస్తే మొత్తము సంస్థకే కెడుపు వస్తుంది. అందువల్ల శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ బత్తుల పందరెడ్డి గారలను ఒక రాజీకి రమ్మనమని కోరుదాము. ఎవరు రాజీకి సంసిద్ధముగా లేకపోతే వారిని తిరస్కరిస్తాము. శ్రీ కామరాజనాడార్ చేసిన కృషి పరిణామ ఫలితానికి రాలేదు. అంతటితో మనము నిస్పృహచెంద నవసరములేదు. ఒక ఎన్నికసంఘముతో రాజీ సాధ్యము గాకపోతే ఇది అయ్యాక అవసరమైతే ఢిల్లీ వెళ్లి కొన్ని మంత్రి పదవుల పర్సుబాటుకు అధిష్ఠానవర్గమువారి అనుమతిని సామరస్య పైభరితో తెచ్చుకోవచ్చు. ఈ ఐకమత్య సాధనకు నేను ఎంతటి త్యాగానికైనా సంసిద్ధుడను. అయితే నా ఈ కృషిలో ఉభయవర్గాల, ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుల సహకారము లభ్యము

(4 వ పేజీ చూడుడు)

భాయీ సాబ్

తీర్థయాత్రకు తెలియక కుందే శేలులోవున్నదన్నును కుటుంబాన్ని మంచిది;లేకపోతే, కాస్తంగా దాచవద్దు. ఏదో అనుకుంటాయేమో మంచిదని చెప్పిస్తుంది."

కాంచెం నేలకోసం భారత మైత్రిని కోల్పోవటం అవివేకం

చైనా ధోరణిపై మహారాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ విమర్శ

బొంబాయి, ఆగస్టు 23: నిన్న ఎగరాల నేలను కైవసం చేసుకోవటం ద్వారా చైనా భారతదేశపు మైత్రినీ, ముఖ్యంగా శాంతిశాంతులకు పెన్నిధి అయిన శ్రీ నెహ్రూ స్నేహాన్నీ, కోల్పోవటం అవివేకం' అని మహారాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం తన అభిప్రాయం వెలిబుచ్చినట్లు తెలిసింది.

కార్యవర్గ సమావేశం మూడు రోజులు జరిగి నిన్న సమాప్తమైంది. భారతదేశాల సరిహద్దు తగాదాపై ఒకతీర్మానం చేశారనీ అందులో అభిప్రాయం వెల్లడించారనీ తెలిసింది.

పార్టీ ప్రతినిధి ఒకరు ఇటువంటి ఒకటి చేసినట్లు చెప్పారు. అందులోని అంశాలను వెల్లడించడానికి నిరాకరించారు. ఈతీర్మానాన్ని ఆగస్టు 28 న జరిగే రాష్ట్ర పార్టీ సమావేశం ముందు పెడతారనీ, అటుపైన పార్టీ దేశీయ కార్యవర్గానికి పంపుతారనీ అయన చెప్పారు.

అయితే, ఈతగాదా విషయంలో తనవరకు తాము వహించిన వైఖరిని సమర్థించుకోవలసిన అవసరమేమీ లేదని కార్యవర్గం భావించినట్లు ఈ ప్రతినిధి చెప్పారు.

కార్యవర్గం సూచించిన రేఖ రెండుదేశాలకూ సహజమైనది అని అంగీకరించి, ఈ తగాదా శాంతియుతంగా పరిష్కరించవలసిందిగా భారత ప్రభుత్వమూ, శ్రీ నెహ్రూ చేస్తున్న కృషిని సమర్థించింది.

ఇటీవలి చైనా సమస్యను పాక్షికంగా చర్చించి, కుంచించడాలు నిర్మించినట్లు కూడా ఈ ప్రతినిధి చెప్పారు. ఇదివరకు సూచించిన మోహన్ రేఖ, కొత్తలు, దేశపటాల ప్రచురణ లాంటి అయా సమస్యల గురించి మాత్రమే చర్చ జరిగిందట.

కార్యవర్గ సభ్యుడొకరు ప్రస్తుతం విశ్రాంతి తీసుకొంటున్న శ్రీ పాద అమృతడాంగే ఈ సమావేశానికి ఒక్కరోజున మాత్రం వచ్చారు.

బ్రిటన్‌లోని ఒకవ్యాఖ్యానంలో శ్రీ డాంగేకు గల కారాగారంలో ఈ సమావేశంలో అసలు చర్చించనేలేదు. అని ఆ ప్రతినిధి తెల్పారు.

గోవా విమోచనానికి మళ్లీ వుద్యమం

గోవా ప్రభృతి పోర్చుగీసు పాలనాల విమోచనానికి మళ్లీ పెద్దయెత్తున వుద్యమం ప్రారంభించ వలసిన తరుణం ఆసన్నమైందనీ, ఈ సందర్భంలో ఇతర పార్టీలతో కలిసి ఒకమహాసభ ఏర్పాటు చేయటానికి కృషి చేయాలనీ కూడా కార్యవర్గం ఒకతీర్మానం చేసింది.

భారత్ పట్ల అమెరికా గౌరవం

న్యూయార్క్, ఆగస్టు 24: భారత్ను దాని విదేశాంగ విధానాన్ని అమెరికా మరింత బాగా అర్థంచేసుకొంటున్నపని, ప్రధాని నెహ్రూపట్ల అమెరికనుల గౌరవాభిమానాలు పెంపొందుతున్న ని సమితిలో అమెరికా ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ హెన్రీకబట్ లాడ్జ్ నిన్న నిక్కడ పేర్కొన్నారు.

ఐక్యరాజ్యసమితి విచేళురులసంఘం తనకు వీడ్కోలుగా విందుయిచ్చిన సందర్భంలో శ్రీ లాడ్జ్ మాట్లాడుతూ భారత విత్తమంత్రి, లోగడ సమితిలో భారతప్రతినిధి వర్గ నాయకుడు యిన శ్రీ కృష్ణమీనన్‌తో తనకు వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ సత్సంబంధాలు వుండేడివన్నారు.

ఐక్కు భారత్ అపూర్వ స్వాతంత్ర్యం మిచ్చినా అమెరికన్ పత్రికలు నెహ్రూను, మీనన్‌ను అన్యాయంగా అసమంజసంగా ఎందుకు విమర్శిస్తున్నవి? అని ఒక భారతీయ విలేఖరి ప్రశ్నించగా అమెరికను పత్రికకు అమెరికా ప్రభుత్వాన్నికూడా విమర్శిస్తూవుంటవని, అవి సహజంగానే వుంటవని, అయితే యీ దేశం పత్రికలు తెమ్మప్రభుత్వాన్ని విమర్శించినట్లుగా విదేశాల ప్రభుత్వాన్ని విమర్శించడం. సమంజసం కాదని సమాధానమిచ్చారు.

సంజీవరెడ్డి శంకుస్థాపన ఉత్సవసభలో ఘర్షణ

14 మందికి గాయాలు: కాంగ్రెస్, హిందూమహాసభ వాలంటీర్ల పోరాటం

ఇండోర్, ఆగస్టు 24: నిన్న సాయంత్రం మంగ్‌నూర్ వద్ద కాంగ్రెస్‌పార్టీ వాలంటీర్లకు హిందూమహాసభ, జనసంఘం వాలంటీర్లకు మధ్య జరిగినఘర్షణలో 14 మంది గాయపడ్డారని మంగ్‌నూర్ జిల్లాకలెక్టర్ చెప్పారు. ఈపట్నం, ఇండోర్‌కు ఉత్తరంగా 140 మైళ్ల దూరంలో ఉంది.

క్షతగాత్రులలో ఏడుగురికి ప్రథమ చికిత్సచేసి పంపివేశారు. మిగతావారికి ఆస్పత్రిలో చికిత్స చేస్తున్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి మంగ్‌నూర్‌లో కాంగ్రెసు భవనానికి శంకుస్థాపన జరుపుతూ ఉండగా ఈ సంఘర్షణ సంభవించినట్లు కలెక్టర్ తెలిపారు.

పురపాలక సంఘం అధ్యక్షురాలైన ఆ ప్రదేశంలో కాంగ్రెసు భవనాన్ని నిర్మించటానికి హిందూమహాసభ, జనసంఘం నాయకులు అభ్యంతరం తెలిపారు. ఆ స్థలంలో తాము పూజించదలచిన విగ్రహం ఒకటి ఉన్నట్లు వారు చెపుతున్నారు.

శంకుస్థాపనోత్సవానికి శ్రీ సంజీవరెడ్డి వెళ్ళే ముందు సాగిన హిందూమహాసభ అధ్యక్షుడు శ్రీ రామ్ రతన్ సోనీ కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి కలుసుకొని మధ్య ప్రదేశ్ పురపాలక సంఘాల ఇన్‌స్పెక్టర్ జనరల్ అనుమతించినమీదటనే అక్కడ అభివనం నిర్మించబడుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు హామీ ఇచ్చారు.

ఈ మూడవసారి శ్రీ సోనీ అంగీకరించినట్లే కనిపించింది. శంకుస్థాపన జరుపటంకోసం శ్రీ సంజీవరెడ్డి తీరా ఆ ప్రదేశానికి వెళ్లేసరికి జనసంఘం, హిందూమహాసభల వాలంటీర్లు, లాటీలు తీసుకొని కాంగ్రెస్ వాలంటీర్ల మీద దాడి చేయటం జరిగింది. రాళ్లుగూడా విసరబడ్డాయి. ఈ ఘర్షణలో 14 మంది గాయపడ్డారు.

నిన్న ఉదయం శ్రీ సంజీవరెడ్డి ఆ పట్నానికి చేరుకోగానే ఆయనను ఊరేగించారు.

శ్రీ లంక ప్రధానికి నెహ్రూ ఆహ్వానం

కొలంబో, ఆగస్టు 28: వచ్చే నవంబరు మాసంలో భారతదేశం విచ్చేయవలసిందని శ్రీ లంక ప్రధాని శ్రీమతి సిరిమావోను భారతప్రధాని శ్రీ నెహ్రూ ఆహ్వానించినట్లు స్థానికపత్రిక ఒకటి ప్రచురించింది.

లావోస్‌లో తిరుగుబాటు

రేవు స్వాధీనం

వియన్‌తియాన్, ఆగస్టు 24:— పాశ్చాత్యరాజ్యాలను బలపరచిన పూర్వపు లావోస్ ప్రభుత్వంపట్ల భక్తి విశ్వాసాలుకల సైనికులు దాదాపు 500 మంది నేడు ఇక్కడకు 75 మైళ్ళ దూరంలోవున్న సానాకర్మ రేవు పట్టణాన్ని స్వాధీనం చేసుకొన్నారు. ఆ సమయంలో వారి నాయకుడు సేనాని భామీ, తిట్టసవిధానం అవలంబించదలచిన కొత్త ప్రధాని శ్రీ స్వాన్నవన్ భామాతో పాటన్నీఖట్ లో చర్చలు జరుపుతున్నారు. అంతర్యుద్ధ నివారణకై ఆ చర్చలు జరిగినవి.

అనంతరం ప్రధాని పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ సైన్యం మామూలు స్థితికివస్తే తప్ప ఏమి చెయ్యదానికి వీలులేదన్నారు.

తిరుగుబాటుదార్లు పయనమైనట్లు వార్తరాయగానే ప్రధాని ప్రత్యేక విమానంలో పాటన్నీఖట్‌కు వచ్చారు. పరిస్థితి చక్కబడుతున్నట్లు ప్రధాని తెలియజేశారు.

బీరూట్, ఆగస్టు 24: ఆరబ్ లీగ విదేశాంగ మంత్రుల సభకు లిబియా మంత్రి శ్రీ వాహబి ఎల్ హారి నిన్న నిక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

కటాంగాలోని సమితి సేనలో మాలీ దళాల తిరుగుబాటు

ఆల్బర్ట్‌విల్లేలో సంఘర్షణలు: బెల్జియం బలాల జోక్యం; ఇద్దరు కాంగోలీల మృతి

ఎలిజబెత్ విల్లే, ఆగస్టు 24: ఐక్యరాజ్య సమితిలోని మాలిసమాఖ్య సైనికదళాలు తిరుగుబాటుజరిపిన ఫలితంగా ఆల్బర్టువిల్లేలో ఇద్దరు మరణించారు. ఈ సైన్యాలు కటాంగాలోని బలూచీ తెగలతో చేరిపోయాయని అంతకు ముందు అనధికార వర్గాలద్వారా తెలిసింది. ఈ తెగలు కటాంగాలోని ప్రభుత్వ వ్యతిరేకవర్గానికి చెందినవి.

మాలి సైన్యాలు, బలూచీ సాయుధులు, షోంబేకు వ్యతిరేకంగా అల్బర్ట్ విల్లేపై దూకుతున్నవట. రాజకీయ సంబంధాలు విచ్ఛిన్నం కాకమునుపే ఈ పట్టణంలోని శ్వేతజాతివారు సహాయం అర్థించారు.

మాలి సైన్యాలు అధికారుల వశం తప్పి స్వవశులై చిన్నవన్న వారను, ఇద్దరు కాంగోలీల మరణాన్ని, కటాంగా ప్రభుత్వం కూడా ధృవపరచింది. శ్వేతజాతివారు నగరంలోని సైనిక శిబిరంలో ప్రాణాలు కాపాడుకుంటున్నారట. నిన్న, నేడు యీ ప్రాంతంలో చాలా తీవ్రమయిన సంఘర్షణలే జరిగినట్లు కటాంగా ప్రభుత్వం అంగీకరించింది. మాలి సైన్యాలు సాయుధ పౌరులను లారీలలో తీసుకువచ్చి, యథేచ్ఛగా అరెస్టులు చేశారని విమర్శించింది. కటాంగా ఆంతరంగిక శాఖామంత్రి వెంటనే అదనపుదళాలతో అక్కడికి బయల్దేరాడు. కటాంగా ప్రభుత్వం నేడు చాలాసేపు సమావేశమైంది. సమితి దళాలకు కబురు పంపింది. కాని సమితిదళం ఎట్టి వ్యాఖ్యా చెయ్యలేదు. ఆల్బర్టు విల్లేలో మాలి సైన్యం ఒకదళం మాత్రమే వున్నది. దానిసంఖ్య 600.

వారిస్థానే బిరిష్ సైన్యాలు కాగలవు. క్రమశిక్షణగల సమితి దళాలను వెంటనే రప్పించాలని సమితి ప్రతినిధి శ్రీ కాము విజ్ఞప్తి చేసినట్లు కటాంగాప్రభుత్వం చేసినప్రకటనలో పేర్కొన్నది.

తిరుగుబాటు అబద్ధం: సమితి అధికారి ఖండన

కటాంగాలోని మాలిసమాఖ్య సైన్యాలు తిరుగుబాటు చేశాయన్న వార్తను సమితి రాజకీయోద్యోగి శ్రీ ఇవాన్ చెర్నెంట్సోవ్ ఖండించారు. కటాంగా ప్రభుత్వంకూడా "సైన్యాలు అధికారుల వశం తప్పాయన్న" చెప్పిందిగాని "తిరుగుబాటు" జరిగినట్లు చెప్పలేదని గుర్తుంచుకోవాలని తాయన సూచించారు. మాలి సైన్యాల జోక్యం అనుచితమనికటాంగా చేసిన ఆరోపణపట్లకూడా సమితి కమాండ్ ఆక్షేపం తెలుపలేదని చెప్పారు. ప్రదర్శకులకు, కటాంగా భద్రతాదళాలకు జరిగే ఘర్షణలను నివారించి ప్రశాంత పరిస్థితులు నెలకొల్పటమే తాము చేస్తున్న పనులని మాలి సైనికదళం తెలియజేసినట్లుగా ఈ అధికారి వివరించారు.

బెల్జియం సైన్యాల జోక్యం

ఆల్బర్టువిల్లే ఘర్షణలలో బెల్జియం దళాలు జోక్యంచేసుకుని శాంతిని కాపాడాయని బెల్జియం రక్షణశాఖ బ్రసెల్సులో ప్రకటించింది. రైల్వే సేవనుపై ఆఫ్రికన్ తెగలు దాడి జరిపినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. బెల్జియం దళాలస్థానే వచ్చిన మాలి సైన్యాలు ఆ తెగలతో కలిసిపోయినట్లు కనుపించిందని ఒక సైనిక ప్రతినిధి చెప్పారు.

కామినా స్థావరం: బెల్జియం వైఖరి

కామినా స్థావరాన్ని స్వాధీనం చేసుకుని నిర్వహించాలంటే సమితికి చాలా నెలల వ్యవధి పట్టుతుందని ఆ స్థావరం కమాండరు కర్నల్ రెమీవాన్ లీయర్డీ చెప్పారు. ఈ స్థావరం బెల్జియం అధీనంలో వున్నది. 11 వేల ఆఫ్రికన్ కుటుంబాలు ఇక్కడ పనిచేస్తున్నాయి. సెబుంతి కటాంగాలో ఇది వున్నది. దీని నిర్మాణానికి బెల్జియంవు 800 కోట్ల ఫ్రాంకులు ఖర్చయింది.

"నన్నిక్కడనుంచి గెంటివేసి పోయేవాడినికాను" అని ఆకర్నల్ విలేఖరులకు చెప్పాడు.

ఏలూరు ఆస్పత్రిలో క్షయ విభాగం

50 పడకలతో ఏర్పాటు

ఏలూరు, ఆగస్టు 22: ఏలూరులోని జిల్లా కేంద్ర ఆస్పత్రిలో 50 పడకలు గల క్షయ వ్యాధి చికిత్సా విభాగం నిర్మించే నిమిత్తం రు 1,15,000 మంజూరు చేస్తూ నిన్న సమావేశమైన రాష్ట్ర సంక్షేమ నిధి వారి పశ్చిమగోదావరిశాఖ కార్యవర్గం సమావేశంలో తీర్మానించారు.

సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ వై. ఎం. సర్దార్ ఖాన్ అధ్యక్షతవహించారు.

ఇదివరలో ఈసంస్థవారు మంగళగిరిలో ఏర్పరచిన క్షయవ్యాధి చికిత్సాలయములో ఈ జిల్లా తరపున రెండు వార్డులు నిర్మించేందుకు, ఆ వార్డులు పశ్చిమగోదావరి జిల్లా నుండి వచ్చే క్షయరోగుల నిమిత్తము ప్రత్యేకించేట్టు చరుతుపెట్టి, ఒక లక్ష రూపాయలు విరాళ మిచ్చారు. కాని మంగళగిరి క్షయాసుపత్రి అధికార్లు ఆ విధముగా ఈ జిల్లాలో రోగులకు, ఆ వార్డులు ప్రత్యేకించడానికి నిరాకరిస్తూ పైచరుతులకు భిన్నంగా వ్యవహరిస్తున్నందుకు ఈ సంఘమువారు తమ అసమ్మతి తెల్పుతూ, ఈ విషయమై మెడికల్ సర్వీసు డైరక్టరుకు తెలియపర్చారు. పైమంగళగిరిఆస్పత్రి అధికార్లు అంగీకరించిన చరతులను అమలు జరిపేట్లుగా చర్య తీసుకోవలసిందని కోరడానికి తీర్మానించారుకూడా. (స్వ. వి.)

చిన్న రేవుల అభివృద్ధి

3 వ పథకానికి 10 కోట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 23: మూడవ ప్రణాళికలో చిన్నరేవుల అభివృద్ధికి గాను ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ప్రణాళికా సంఘంతోను, ఆయా రాష్ట్రప్రభుత్వాలతోను, దానిపై సంప్రదిలపులు జరుగుతున్నాయని కేంద్ర రహదారి శాఖా మంత్రి శ్రీ రాజ్ బహదూర్ నేడు లోక్‌సభలో శ్రీ ఎమ్. ఎల్. ద్వివేదీ ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

వచ్చే అక్టోబరు నెలలో జరుగబోయే జాతీయ నౌకాశ్రయ సంఘం ప్రత్యేక సమావేశంలో దాన్లోనే వివిధ రాష్ట్రాల అభిప్రాయాలను సేకరించిన తరువాత ఈ కార్యక్రమానికి తుది రూపునీయటం జరుగుతుందని శ్రీ రాజ్ బహదూర్ చెప్పారు.

మూడవ ప్రణాళిక ముసాయిదాలో, చిన్నరేవుల అభివృద్ధికిగాను రాష్ట్రాలవారీగా రూ. 10 కోట్లను పేర్కొనటం జరిగింది. దీనిని కూడా ఈ సంఘం పరిశీలిస్తుంది అని శ్రీ రాజ్ బహదూర్ అన్నారు.

భావైక్యతా సాధనకు 'భారతీ సంఘం'

గోవిందదాస్, గోపాలరెడ్డిగార్లచే ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 24: 'భారతీ సంఘం' అనేపేరుతో కొత్తగా ఒక అఖిలభారత సంస్థను ఏర్పాటుచేసినట్లు దాని సమావేశకర్తలు శ్రీ సేఠ్ గోవిందదాస్ (సార్లమెంటు సభ్యుడు). కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న ఒక ప్రకటనచేశారు. సాహిత్యంద్వారా భారతదేశంయొక్క భావైక్యతను పెంపొందించటానికి ఈ సంఘం కృషి చేస్తుంది.

ఈ సంఘ స్థాపకులలో హిందీతదితర ప్రాంతీయ భాషల్లోని ప్రముఖ రచయితలు ఉన్నారు.

భారత భావైక్యతను పెంపొందించటంతోపాటు, సాహిత్యంద్వారా లక్ష్యాలు, లక్ష్యసాధన మార్గాల పవిత్రతను స్థాపించటం, సత్యాహింసలు ప్రాతిపదికగా సాహిత్యంద్వారా భారతదేశంయొక్క మిగతా ప్రపంచం యొక్క అభ్యున్నతికి దోహదం కల్పించటం ఈ సంస్థ లక్ష్యాలుగా నిర్దేశించబడాయి. ఈ సంఘాన్ని సంవత్సరాంతానికి ఇక్కడ లాంఛనంగా ప్రారంభిస్తారు.

వచ్చే సంవత్సరం మార్చి, ఏప్రిల్ మాసాలలో సంఘంతరఫున అఖిలభారతి సాహితీ పత్రిక పరిషత్తు నొకదానిని ఏర్పాటు చేయదలచినట్లు సేఠ్ గోవిందదాస్ చెప్పారు.

భారతీ సంఘం పూర్తిగా రాజకీయేతరసంస్థఅయినప్పటికీ, లక్ష్యాలు, లక్ష్యసాధన మార్గాల పవిత్రత్వంలో నమ్మకంలేని కమ్యూనిస్టు రచయితలకు మాత్రం అందులో ప్రవేశం ఉండదని ఆయన వెల్లడించారు.

ఈ సంఘం ఏర్పాటు చేయబడిన సమావేశానికి ప్రముఖ హిందీకవి శ్రీ మైథిలీ శరణ్ గుప్తా అధ్యక్షతవహించారు.

చైనా ఉపగ్రహ ప్రయోగం విఫలం

న్యూయార్క్, ఆగస్టు 24: చైనా రెడ్ ఆర్మీ 33 వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆగస్టు ఒకటవ తేదీన ఒక కృత్రిమ ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు ప్రయత్నించిందికాని అది విఫలమైనట్లు అమెరికన్ పత్రిక "న్యూస్ మ్యాగజైన్" ప్రకటించింది

హాంగ్‌కాంగ్‌నుంచి చేరిన వారను ఈ వారపత్రిక ప్రచురిస్తూ రాకెట్టూ, ఉపగ్రహమూ భూమిమీదనే భగ్నమున్నవన్నది.

మొరార్జీ మిల్స్ చీరలు కట్టుకొంటే వాణాకుదనము మరియు సొగసుదనము వచ్చిన అపూర్వమైన అనుభవము పొందుతారు!
ఈ చీరలు ఆకర్షణీయమైన రంగులు మరియు డిజైనులలో లభిస్తున్నాయి.
ఈ మిల్స్ తయారుచేసిన వాయిల్ అద్భుతమైనవి. లాన్స్ మరియు పాప్లిను బట్టలను దరించినట్లు మీరు వంబరపడతారు

మొరార్జీ మిల్స్ • బొంబాయి 12

M/80-7-7

కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక, చిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు క్యూస్ బండ్లు కావలెను.

ఊరు	జిల్లా
పదాకేట్ పేట	మెదక్
బోధన్	నిజామాబాద్
ప్రత్తిపాడు	తూ. గోదావరి
కొరుకొండ	"
గోకవరం	"
జడ్చర్ల	మహబూబ్‌నగర్

మేనేజరు, ఆంధ్రపత్రిక.

ఆగ్నేయ రైల్వే

వేలం అమ్మకం నోటీసు

ఈ క్రింద తెలిపిన వివరములుగల కన్‌డెమ్‌నెంట్లు అని చేరుకోవలసిన స్టేషన్‌లో దిగుమతిఅయిన తేదీనుండి నేటి వరకు యెవరిచేత క్లెయిము చేయబడి తీసికొనిపోక నిల్వయుండి పోయినందున సదరు సరకులను 1960 సెప్టెంబరు 12 వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు విశాఖపట్నంలోని స్టేషన్‌గుడ్సు షెడ్ ఆవరణలో బహిరంగ వేలములో విక్రయింపబడునని యీ ప్రకటన ద్వారా నోటీసు యివ్వడమైనది.

ఎవరు తీసికొనిపోక నిల్వయుండిన గూడ్సు కన్‌సైన్‌మెంట్లు:

(1) పాల్టుకోటాగూడ్సునుండి సింహాచలమునకు 16-11-58 లేదీన బాగన్ నెం. 64601 T.No. 529లో 50.11/1 SCM సరుకులలో దిగిన 38 సేర్ల తూకంగల ఒక కేసు పేరింగ్ సామగ్రులు (2) సింహాచలములో 30-6-59 లేదీనదిగిన 6 కేసుల ఇనుప నలుపతెల్ల బార్లు(3)విశాఖపట్నం టౌనుకు 656-1 సరుకులలో చేరిన 1 మ॥ 25 సేర్ల తూకంగల ఒక బస్తా ఫెలిమార్ బోల్టులు, నట్లు (4) వాడీ బందర్ నుండి విశాఖపట్నం టౌనుకు 2-7-58 లేదీన 44784 నెంబరు బాకసులో 898638/2 సరుకులతో దిగిన 1 మ॥ 22 సేర్ల తూకముగల 2 కేసులు. (5) వాడీ బందరునుండి విశాఖపట్నం టౌనుకు 6-9-58 లేదీన నెం: 47569 బాకసులో 158811/1 సరుకులతో దిగిన 25 సేర్ల తూకంగల నట్లు, బోల్టులు గల ఒక కేసు (6) వాడీ బందరునుండి విశాఖపట్నం టౌనుకు 31-1-59 లేదీన బాకస్ నెం. 48545 లో 2790/1 సరుకులతో దిగిన 21 సేర్ల తూకంగల ఒక కేసు ఎం/బిడి భాగములు (7) వాడీ బందర్ నుండి విశాఖపట్నం టౌనుకు 9-7-59 లేదీన, బాకస్ నెం. 15983 లో 261626/1 సరుకులతో దిగిన 1 మ॥ 18 సేర్ల తూకంగల ఒక ఎం/సూడ్సు కేసు (8) ఆర్మీనియన్ ఫూట్ నుండి విశాఖపట్నం టౌనుకు 18-9-58 లేదీన బాకసు నెం. 60469 లో 2477/1 సరుకులతో దిగిన 1 మ॥ 21 సేర్ల తూకంగల ఒక కేసు సేమలు (9) ఆర్మీనియన్ ఫూట్ నుండి విశాఖపట్నం టౌనుకు 10-7-59 లేదీన బాకసు నెం. 89170 లో 881/1 సరుకులతో దిగిన 2 మ॥ 1 సేరు తూకంగల ఒక బండిల్ వి. పట్లు (10) ఫిల్లీ నుండి విశాఖపట్నం టౌనుకు 29-11-58 లేదీన బాకస్ నెం. 57890 లో 648/1 సరుకులతో దిగిన 81 సేర్ల తూకంగల ఒక కేసు ఫిల్లీ ఎం/పార్ట్సు (11) అలిఘర్ జంక్షన్‌నుండి విశాఖపట్నం టౌనులో బాకసు నెం. 88928 లో 980/1 సరుకులతో దిగిన 17 సేర్ల తూకంగల ఒక కేసు తాళములు (12) బటాలనుండి విశాఖపట్నం టౌనుకు 10-4-59 లేదీన బాకసు నెం. 66688 లో 4/1 సరుకులతో దిగిన 89 సేర్ల తూకంగల 1 క్రేటు గొలుసులు (16) న్యూఢిల్లీనుండి విశాఖపట్నం టౌనుకు బాకసు నెం. 10244 లో 5657/2 సరుకులతో దిగిన 1 మ॥ 2 సేర్ల తూకంగల 2 కేసుల ఎం/బిడి భాగములు (14) న్యూఢిల్లీ నుండి విశాఖపట్నం టౌనుకు 14-5-59 లేదీన బాకసు నెం. 82048 లో 108/1 సరుకులతో దిగిన 89 సేర్ల తూకంగల 1 కేసు స్టేషనరీ (15) గాంధీధామ్‌నుండి విశాఖపట్నం టౌనుకు 14-7-59 లేదీన బాకసు నెం.14278 లో 087/55 సరుకులతో దిగిన 96 నెంబర్ల ఫ్రేములు (16) భగ్వానానుండి విశాఖపట్నం టౌనుకు 14-8-59 లేదీన 7846 నెంబరు బాకసులో 8408/1 సరుకులతో దిగిన 28 సేర్ల తూకంగల 2 కేసులు (17) గోరఖపూరునుండి విశాఖపట్నం టౌనుకు 28-8-59 లేదీన 81951 బాకసులో 1/2 సరుకులతో దిగిన 1 మ॥ 08 సేర్ల తూకంగల 2 గన్నీ బండిల్లు I గూడ్సు (18) గోరఖపూరునుండి విశాఖపట్నం టౌనుకు 28-9-59 లేదీన 27662 నెం. బాకసులో 8/1 సరుకులతో దిగిన 24 సేర్ల తూకంగల 1 బండిల్ I గూడ్సు (19) గోరఖపూరునుండి విశాఖపట్నం టౌనుకు బాకసు నెం. 61666 లో 4/1 సరుకులతో దిగిన 27 సేర్ల తూకంగల 1 బండిల్ I గూడ్సు (20) మీరట్‌నుండి విశాఖపట్నం టౌనుకు 9-9-59 లేదీన బాకసు 15460లో నెం.45/60 సరుకులతో దిగిన10 కేసులు(21)న్యూఢిల్లీ నుండివిశాఖపట్నం టౌనుకు 15-7-59 లేదీన 12521 నెం. బాకసులో 8642/1 సరుకులతో దిగిన 2 మ॥ 05 సేర్ల తూకంగల 1 కేసు ఎం/బిడి భాగములు.

వేలము లో పాల్గొనదలచినవారు, వేలం పాటలకు కేటాయింపులో రాగోరదలచినవారు, వేలము సరకులు వివరములు కోవలసినవారు విశాఖపట్నం టౌన్ స్టేషన్ మాస్టరుగారికి వ్రాసి, తెలిసికొనవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

తెలుగు లా బుక్కులు-పోస్టునకూ

1960 సెకానీ ఆక్టు బిల్లు	రు. 1-00
1960 ల్యాండు సీలింగు ఆక్టు	0-75
1960 ఇండ్ల అద్దె కంట్రోలు ఆక్టు	1-25
పౌర వ్యాపార చట్టము	1-00
వ్యాపార సేలు టాక్సు ఆక్టు	1-50
వ్యాపార సరుకులు ఖరారు ఆక్టు	1-25

M.O. పంపవలెను. V.P. పంపబడదు.

మేనేజరు, లా బుక్సులు ఆఫీసు, నెల్లూరు

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు

దావా నెం. 2608/60

ఎ. రామకృష్ణనాయుడు, ఎ. పాన్నుస్వామి నయనార్, కుగాను సోల్ ప్రొప్రయిటర్ ఎ. పాన్నుస్వామి నయనార్ .....వాది

సి. నరసింహారెడ్డి...ప్రతివాది.

వ్యాపార లావాదేవీకింద చెల్లించవలసిన రు. 926-12 పైసలున్ను ఖర్చులున్ను ప్రతివాదినుండి రాబట్టుకొనే దాఖలు చేయబడిన పై దావా ప్రతివాది హాజరు నిమిత్తం 7-9-60 తేదీకి చీఫ్ జడ్జి ఆఫ్ స్మాల్ కాజెస్, మద్రాసు, వారియెదుటకు వాయిదా వేయబడినది. ప్రతివాది అనాదు హాజరు కానందున డిక్రీ ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

వి. కాంతలింగం, వాది అడ్వకేటు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం. 14/1960-61

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ సబార్డినేట్ సర్వీసులో యీ క్రింద వివరించిన ప్రకారం సరాసరి రిక్రూట్ మెంటు పద్ధతిన 800 హెల్త్ ఇన్‌స్పెక్టర్లను నియమించుటకై 28-9-1960 తేదీన సాయంత్రం 5 గంటల వరకు తగిన అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

(i) లోగడ హైదరాబాద్ స్టేటుగా వుంటూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో చేరిపోయిన ప్రాంతంలో 15 యేండ్లకు పైగావున్నట్లు 1959 ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయిమెంటు (నివాస విషయమైన నిబంధన) రూల్సుప్రకారం యివ్వబడిన సర్టిఫికేట్లు దాఖలు చేయగల భారతీయులకు ఖాళీలు...800

(2) పోటీ ద్వారా (అందరికీ చేరి) ఖాళీలు ... 500

షరా: పైన తెలిపిన 1 వ అయిటములోని 800 ఉద్యోగములలో 150 ఖాళీలు అర్హులయిన ప్రొబేషనర్లకు లేక ఆ ప్రాంతములో దొరకాక (హెల్త్ అసిస్టెంట్లు, శానిటరీ సబ్ ఇన్‌స్పెక్టర్లు)గా నిరక్షరమైన ఉద్యోగాలలో వుండేవారి ప్రమోషనుకు గాను ప్రత్యేకింపబడినది.

(ii) పైన తెలిపిన 2 వ అయిటములోని 250 ఖాళీలతో రాష్ట్రంలోని స్థానిక సంస్థలు, మునిసిపల్ కౌన్సిల్సు సందలి అర్హులైన ప్రొబేషనర్లు, లేక శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగాను, ఫస్ట్‌క్లాస్ వాక్సినేటర్లుగాను, బర్త్ అండ్ డెత్ రిజిస్ట్రార్లుగాను, రిజిస్ట్రార్, వాక్సినేటర్లుగాను, లెప్రసీ ఇన్‌స్పెక్టర్లుగాను ఖాయమైన ఉద్యోగాలలో వుండేవారికిన్నీ కలిసి పై250ఉద్యోగాలు ప్రత్యేకించబడినవి.

అర్హతలు: ఈ క్రింద తెలిపిన అర్హతలు (ఇండియా లేక బిటిష్ సర్టిఫికేట్లు) పొందియుండవలెను.

(i) మద్రాసు లేక ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌వారు ప్రభుత్వముచే యేర్పాటు చేయబడిన ఎగ్జామినేషన్ బోర్డుకు చేర్కొనగా మంజూరుచేసిన శానిటరీ ఇన్‌స్పెక్టర్సు సర్టిఫికేటుగాని, తెలంగాణాలో యివ్వబడిన హెల్త్ఇన్‌స్పెక్టర్సు సర్టిఫికేటుగాని పొందియుండవలెను. (ii) తెలుగు, ఉర్దు, మరాఠి, లేక కన్నడము భాషలలో యేదైన కనీసం ఒక భాష చదువను, వ్రాయను తెలిసియుండవలెను. (iii) కాయింక్ జీవితమునకు తగిన శరీరపటుత్వము కలిగియుండవలెను.

వయస్సు: (i) ఆంధ్రప్రాంతములోని స్థానిక బోర్డులు, లేక మునిసిపల్ కౌన్సిల్సు, దరఖాస్ మరియు తెలంగాణా శానిటరీపనికి ఇన్‌స్పెక్టర్లు పేర్లలో అర్హులయిన ప్రొబేషనర్లకు లేక నిరక్షరమైన ఉద్యోగము కలవారున్ను లేదీ 1-7-58కి వాటికి 30సం॥ లకు తక్కువ వయస్సు కలిగి యుండవలెను.

మరియు ఇట్టి అభ్యర్థులు కనీసము అయిదుయేండ్లు సర్వీసు చేసి యున్నయెడల 1-7-58 వాటికి 45 యేండ్లు (ii) ఇతరులు 1-7-58 లేదీ వాటికి 25 యేండ్లకు లోపుగా వుండవలెను.

షరా: వయో పరిమితిలో కనీసవయస్సులు చూపబడిన తరగతులు వ్యక్తుల కందరికి కమిషన్ వారు అభ్యర్థులకు సడలింపులు జనరల్‌లలో 4, 11 పారగ్రాఫ్‌లందు స్పష్టీకరింపబడి యున్న వి. గరిష్ట వయోపరిమితియైన 45 యేండ్ల కూడ్డు చూపబడినవారికి 4 వ పారగ్రాఫ్ మూత్రము వర్తింపదు.

జీతము: నెలకు రు. 75-3-105-4-125-5-150.

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారములు కావలసినవారు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్ వారికి కావలసిన ఉద్యోగము వివరిస్తూ (జాతిమూలకంగా దరఖాస్తు చేసి, తగిన పోస్టుబిళ్ళలు అంటించిన స్వంత అడ్రసుగల కవరు పంపి, పొందవచ్చును. ఇట్టి కవరు జతపర్చిపంపని ఉత్తరము గమనింపబడదు.

షరా: స్వంత అడ్రసుగల కవరు 9॥ పొడవు వుంటూ 15 వయోపైసల విలువగల స్టాంపులు అంటించి యుండవలెను.

క్రీడారంగం

నేడే ఒలింపిక్ పోటీల ప్రారంభం

85 దేశాలనుంచి 6 వేలమంది పాల్గొనే ఉత్సవ విశేషాలు

మద్రాసు, ఆగస్టు 24 : 17 వ ప్రపంచం ఒలింపిక్ క్రీడోత్సవం గురువారం (ఆగస్టు 25 వ తేదీ) మధ్యాహ్నం రోమ్‌లోని ప్రధానమైన స్టేడియమ్‌లో ప్రారంభం కానున్నది. నిర్వాహకులు ఐదేళ్లు కృషిచేసి 250 లక్షల పౌనుల వ్యయంపై అనేక క్రీడాంగణాలు, ఈతకొలనులు మున్నగునవి నిర్మించి క్రీడా మహోత్సవానికి సర్వం సిద్ధంచేశారు. 85 దేశాలకు చెందిన 6,000 మందికిపైగా ఎథ్లెట్‌లు క్రీడా ప్రపంచంలో గౌరవ స్థానానికై ప్రేమాదరాలతోనే పోటీ పడనున్నారు.

ఒలింపిక్‌లత్యంబట్టి వివిధక్రీడలలో పోటీలు జరిగేది దేశాలమధ్య కాదు, వ్యక్తులమధ్య. సైటియస్ (మరింత వేగము), అల్టియస్ (మరింత ఉన్నత ప్రమాణము), ఫోర్టియస్ (మరింతశక్తి) సాధించడమే ప్రధాన లక్ష్యంగా అధునికి ఒలింపిక్ మహోత్సవం 1896 నుంచి నిర్వహిస్తున్నారు. న్యాయానికి ఈ క్రీడలు రాజకీయాలకు అతీతం. తూర్పు, పశ్చిమ జర్మనీలు ఒకే దేశప్రతినిధులుగా రోమ్‌పోటీలలో పాల్గొంటున్నారు అయితే చైనాలమధ్య ఈ సామరస్యం లేకపోయింది. అమెరికా ప్రాబల్యంలోవున్న ఫార్మోజా, కమ్యూనిస్టుపాలనలోవున్న చైనారిపబ్లిక్ విడివిడిగా క్రీడా ప్రతినిధివర్గాలను పంపేందుకు నిర్వాహకులు అనుమతియిచ్చినా ఫార్మోజాను సహించలేమని కాబట్టి తామీ పోటీలకు రామని పెకింగ్ చెప్పింది.

మొదట 87 దేశాలు రోమ్ ఒలింపిక్స్‌కు ఎంట్రీలు పంపినవి. దరిమిలా గ్వాటిమాలా, ఉత్తర బోర్నియో లు ఉపసంహరించుకొన్నందున 85 దేశాలు మాత్రమే పోటీచేస్తున్నవి. మరొక్క విశేషం ఒలింపిక్ గడప తొక్కుతున్న వున్నది. ఒలింపిక్స్‌లో చెరిదీ లేనిదీ యింకా బట్టబయలుకాలేదు.

ఈసారి భారతదేశంనుంచి పోటీదార్లు అయితేనేమి, అధికారులుఅయితే నేమి అధికారులు అయితేనేమి, పంటచేసేవారు, పొట్టుపట్టేవారు అయితేనేమి దాదాపు 70 మందిపడుతున్నారు. భారతదేశం (ప్రత్యేకత) ఈక్షణంవరకు ఎవరెవరు ఎక్కడ్రీడలకు వెళుతున్నారో ఇదమిద్ధంగా తెలియకపోవడం. భారత క్రీడా మండలి ఒకవిధంగా చెబుతుంది. భారతఒలింపిక్ సంఘం ఇంకోవిధంగా చెబుతుంది. పెయిట్ లిఫ్టింగ్ సమూహ్యం వంటి సంస్థలు వ్యక్తిగత పోటీదారులా ఇంకా ఏమేమో చెబుతవి. ఒలింపిక్ ఉత్సవం ప్రారంభమయ్యేవరకు భారత్ తరఫున ఎవరుపాల్గొంటున్నదీ సమగ్రంగా చెప్పలేకపోవడం బహుశా భారత్ శోచనీయం.

విజేతద్రవ్యం పొందుపుగా బాడవలసివున్నందునను, రోమ్‌లో పనిచేయాలా తక్కువగా వున్నందునను ప్రతిసంతతక్కువమంది క్రీడా ప్రతినిధులను పంపవలసివుంటే భారత్ నుంచి అనవసరమైన క్రీడలకు ఎక్కువమంది వెళ్ళడం అవసరమైన క్రీడలకు అర్హులు వెళ్ళకపోవడం, జరుగుతున్నది. లాంగ్ జంప్‌లో శ్రీ బందాడి పర్యబాయాయణ భారత ఛాంపియన్. ఆ పోటీకి అయన ఒక్కరినీ పంపిస్తే చాలు. కాని ఇంకొకరిని కూడా పంపుతున్నారు. పెయిట్ లిఫ్టింగ్‌లో అతిసమర్థులైన ఒకరిని మొదట ఎన్నుకొని, వారికి ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి, మరికొందరు ధనసహాయం చేసినమీదట కూడా ఆయనను పంపడంలేదు. కేంద్ర ప్రభుత్వంలో పేరు చెల్లగల రైల్వే ఎథ్లెట్‌లు, సర్వీసెస్ ఎథ్లెట్‌లు ఏ క్రీడకయినా ఎంత ఆలస్యంగానైనా ఇట్టే ఎన్నిక కాబడి సరాసరి రోమ్‌లోనే దిగగలరు. కాగా కొన్ని కొన్ని క్రీడలకు పోటీదార్లతో సమానంవా అధికారుల సంఖ్య వున్నది. పెయిట్ లిఫ్టింగ్‌కు ఒక్క (రైల్వేస్) పోటీదారు (శ్రీ ఎల్.కె. దాసు) పడుతుంటే ఆయనను అంటిపెట్టుకొని ఒక అధికారి పడుతున్నారు. ఒలింపిక్ లక్ష్యంలో పోటీదార్లకు స్థానం వున్నంత అధికార్లకు లేకపోవడం గమనార్హం. భారత ప్రతినిధులు హాకీ, ఫుట్‌బాల్, ఎథ్లెటిక్స్, బక్సింగ్, రైఫిల్ షూటింగ్ పోటీలలో పాల్గొనడంమటుకు ఖాయం. రైల్వే పెయిట్ లిఫ్టర్ కూడా పక్కవచ్చు. గత ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత ప్రతినిధివర్గంలో దాదాపు 80 మంది వున్నారు.

క్రిందటి ఒలింపిక్స్‌లో (1956 లో మెల్బోర్న్‌లో జరిగినవి) రష్యా మొత్తం 98 పతకాలు సంపాదించి ప్రథమస్థానం, అమెరికా మొత్తం 74 పతకాలు సంపాదించి ద్వితీయస్థానం వహించగా, ఆస్ట్రేలియా 85 పతకాలు సంపాదించి తృతీయ స్థానం సంపాదించింది. అప్పుడు 69 దేశాలకు చెందిన 4000 మందికిపైగా ఎథ్లెట్‌లు పోటీలలో పాల్గొన్నారు.

ఈసారి పురుషుల పోటీలలో రష్యా కంటె అమెరికాకు ముఖ్యంగా ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలలో ఘన విజయానికి అవకాశం వున్నదని, ఉభయ జర్మనీలు కలసి పోటీ చేస్తున్నందున జర్మనీకి తృతీయస్థానం లభించవచ్చునని క్రీడా ప్రతినిధులు అంచనా వేస్తున్నారు.

స్త్రీల పోటీలలో మెల్బోర్న్‌లో వలె రోమ్‌లో కూడా రష్యనులు అద్వితీయులు కాగలరనడం నిస్సందేహం.

ఒలింపిక్ ఛాంపియనులు

17 వ ప్రపంచం ఒలింపిక్ పోటీలు ప్రారంభమౌతున్న దు తరుణంలో ప్రస్తుతపు ఒలింపిక్ ఛాంపియనుల వివరం దిగువ తెల్పుతున్నాము:

ఫుట్‌బాల్ : రష్యా.

సైక్లింగ్ : (టీమ్ ఛాంపియన్‌షిప్)-ఇటలీ.

జిమ్నాస్టిక్ : (టీమ్ ఛాంపియన్‌షిప్)-రష్యా. (స్త్రీల ఛాంపియన్ షిప్ కూడా రష్యా కైవశ్యమైంది.)

ట్రాక్ అండ్ ఫీల్డ్ : (తరంపారి స్త్రీలకు, పురుషులకు విడివిడిగా జరిగిన పోటీలలో మొత్తంమీద రష్యనులకే ఎక్కువగా స్వర్ణ పతకాలు లభించినవి.

హాకీ : భారత్.

పడవ : గ్రీకు రోమన్ పద్ధతి—మొత్తం ఎనిమిది తరగతులలో ఐదింటిలో రష్యా ది అగ్రస్థానం; ఫ్రీ స్టయిల్: మొత్తం ఎనిమిది తరగతుల పోటీలలో టర్కీ, జపాన్, పర్శ్యాలు రెండేసి తరగతులలో ఛాంపియన్‌లు.

బాస్కెట్‌బాల్ : అమెరికా.

పెయిట్ లిఫ్టింగ్: మొత్తం ఏడుతరగతులకు జరిగే పోటీలలో నూడింటిలో రష్యా (లైట్‌వెయిట్, మిడిల్ వెయిట్, మిడిల్ హెవి వెయిట్) బాల్టిలోలో అమెరికా (బాంటమ్‌వెయిట్, ఫెదర్ వెయిట్, లైట్ హెవివెయిట్, హెవి వెయిట్) ఛాంపియన్‌లు.

17 వ ఒలింపిక్ ఇటలీలుపందర్భంగా రోమ్, ఆగస్టు 23 : అమెరికన్ ప్రముఖుడు శ్రీ అవరే బ్రెండేజ్ అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం అధ్యక్షునిగా తిరిగి ఎన్నికైనారు. కాలు తేళ్ళపాటు తీయన ఈపదవిలో వుంటారు.

ఎక్సైటర్ మార్క్విస్ (బ్రిటన్), శ్రీ ఎస్. ఆరన్మ్‌సుస్సార్డ్ (ఫ్రాన్సు), ఉపాధ్యక్షులుగా తిరిగి ఎన్నికైనారు.

హైద్రాబాద్ జట్టుపై కాకినాడ గెలుపు

మద్రాసు బాడ్మింటన్ పోటీలలో

మద్రాసు, ఆగస్టు 24 : లయోలా కాలేజి టోర్నమెంట్సు సందర్భంగా ఇక్కడ జరుగుతున్న బాల్‌బాడ్మింటన్ పోటీలలో నేటి ఉదయం క్వార్టర్ ఫైనల్సులో కాకినాడ మెడికల్ కాలేజి టీము హైదరాబాద్ వివేక వర్ధనీ కళాశాల టీమును కొంత కష్టంపై 29.19, 23-19, 29-20 పాయింట్లతో ఓడించింది. నిరుటివిజేతలైన కాకినాడ ఆటగాళ్లకు హైదరాబాద్ ప్లేయర్లు ఇంతటి ప్రతిఘటన యివ్వగలరని ఎవ్వరూ ఊహించలేదు. జట్టుకు విదుగురైదుగురు పాల్గొన్న పోటీలో గెలుపొందిన టీములో శ్రీ నటరాజ్, శ్రీ మల్లేశ్వరరావు, ఓడిన జట్టులో శ్రీ ఎస్. వేణుగోపాలరావు మిక్కిలి ప్రతిభావంతంగా ఆడినారు.

విజయమొందిన టీములో యింకా పి. హెచ్. రామారావు, పట్టాభి రామరెడ్డి, సి. హెచ్. రాజు కలరు. తీవ్ర ప్రతిఘటన యిచ్చి వీగిపోయిన జట్టులో ఇంకా క్రీయతులు కె. నాగేశ్వరరావు, టి. సూరిబాబు, శంకర్, ఎస్. సూర్యనారాయణగారలు కలరు.

22 వ తేదీన హైదరాబాద్ వివేక వర్ధని టీము మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీని సులభాయాసంగా 29-18, 29-7 పాయింట్లతో ఓడించింది.

పెద్దపెట్టున జరిగే లయోలా కళాశాల టోర్నమెంటులలో హైదరాబాద్ పాల్గొనడం యిదేమొదటిసారి. హైదరాబాద్ క్రీడా ప్రతినిధి వర్గంలో యింకా క్రీయతులు ఏ. వి. సుబ్బారావు, చెంచు రెడ్డి, డి. జయపాల్ రెడ్డి, ఎస్. భాస్కరరావు కలరు.

ఓవల్ టెస్ట్ "డ్రా"

లండన్, ఆగస్టు 23 : ఓవల్ లో జరుగుతోన్న ఇంగ్లండు, దక్షిణాఫ్రికాలకు జరిగిన ఐదవ, చివరి, టెస్టు క్రికెట్ పోటీ "డ్రా"గా అంతిమైంది. వర్షం యామాలాన చివరిరోజున ఆట అంతకాయం కలిగింది. పోటీముగిసే సమయానికి స్కోర్లు యిలావుంది :

ఇంగ్లండు : మొదటి ఇన్నింగ్స్ 155.

దక్షిణాఫ్రికా : మొదటి ఇన్నింగ్స్ 419.

ఇంగ్లండు : రెండవ ఇన్నింగ్స్-తొమ్మిది వికెట్లకు "డిక్లేరు" చెయ్యగా 479.

దక్షిణాఫ్రికా : రెండవఇన్నింగ్స్-నాలుగు వికెట్లకు 97.

మొదటి మూడు టెస్టులను ఇంగ్లండు గెలుచుకొన్నది. నాల్గవది, ఐదవది "డ్రా" అయినవి. రబ్బర్ (అంతిమ విజయం) ఇంగ్లండుకు దక్కినదన్న మాట.

రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విజయనగరం

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో గాంధీ గ్రామ సౌభాగ్య ఆశ్రమంలో సభ జరిగింది. సభకు సబ్-కలెక్టర్ శ్రీ ఎమ్. వెంకటరత్నం అధ్యక్షత వహించారు. ఆశ్రమ స్థాపకులు శ్రీ పసుమర్తి వీరభద్రస్వామి అతిథులకు స్వాగతం చెప్పారు. తరువాత కళాశాల అధ్యక్షులు శ్రీ వసంతరావు, వెంకటరావు, దివాన్ శ్రీ జి. ఎస్. ఎన్. రామమూర్తి, జిల్లా మున్సబు శ్రీ బి. ఎస్. గుప్తా, మొదలగు పలువురు ప్రముఖులు ప్రసంగించారు. తరువాత ఆశ్రమంలోని పిల్లలకు బట్టలూ, మిఠాయిలు పంచారు.

మార్కాపురం

దేశీయసాయకుల చిత్ర పటాల ఊరేగింపుతో స్వాతంత్ర్యదినోత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం డిప్యూటి కలెక్టరు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో క్రీయతులు పి. వెంకటేశ్వరరావు (డిస్ట్రిక్ట్‌మునసబు) జి. లక్ష్మీనారాయణ ప్రభృతులు ప్రసంగించారు. స్థానిక పరిషత్ పాఠశాలను హయ్యర్ సెకండరీ పాఠశాలగా మార్చించుకొనుటకుగాను విరాళమివ్వడానికి శ్రీ వి. నరసింహారావు బాగ్దానము చేశారు. బాలబాలికలకు బహుమతు లివ్వబడినవి.

భీమవరం

పట్టణకాంగ్రెసుసంఘం, పురపాలక సంఘం, తాలూకా కాంగ్రెసుకార్యాలయం, డబ్ల్యు జి. కళాశాల, విజయాట్యుటోరియల్ కాలేజి, స్థానిక వాణిజ్యమండలి వారు వైభవంగా స్వాతంత్ర్యదినోత్సవం జరిపారు. క్రీయతులు నాచివెంకట్రామయ్య, దివ్వివెంకటరెడ్డి, ఇ. లక్ష్మీసాధరావు, జూపుడి శేషవరావు గార్లు ఆయాసభల్లో పతాక ప్రతిష్ఠాపనచేశారు. క్రీయతులు కొడాలి అంజనేయులు, గొట్టుముక్కల రామచంద్రరాజు నాచు వెంకట్రామయ్య, దివ్వివెంకట్రామయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు, శ్రీ డి. సీతారామస్వామి, యం. వి. ప్రభాకరరావు, (కవిశిల్ప) జానుమ ప్రభృతులు స్వాతంత్ర్య దినప్రాశస్త్యాన్ని గురించి ప్రసంగించారు. బాలబాలికలకు, పిన్నపెద్దలకు మిఠాయిలు పంచారు.

అనంతపురం

రాయలసీమ కో ఆపరేటివ్ ఇన్స్టిట్యూట్ ఆవరణలో ప్రధానాచార్యులు శ్రీ కె. యం. సిరాజుద్దీన్ సిద్ధిఖి పతాకమును ప్రతిష్ఠించారు. శ్రీ పి. బయపరెడ్డిఅధ్యక్షతవహించారు. క్రీయతులు పి. దక్షిణామూర్తి, సహకార సంఘం డప్యూటీ రిజిస్ట్రారు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ కె. రామచంద్రారెడ్డి సమర్పణ చెప్పారు. పిన్నపెద్దలకు మిఠాయిలు పంచారు.

తణుకు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తాలూకా, మండల కాంగ్రెసు కార్యాలయాలవద్ద క్రీయతులు చేకూరి వెంకట్రామరాజు ముళ్లపూడి మారిశెంద్ర ప్రసాద్ (ఎం, ఎల్.ఎ.)గార్లుపతాకప్రతిష్ఠాపనచేశారు. జిల్లా యువజన కాంగ్రెసు కార్యాలయం, పంచాయతీబోర్డు పాలిటెక్నిక్ కళాశాల, బహుళార్థ సాధకపాఠశాల, తాలూకా ఆఫీసు, ఫతీమా కాన్వెంట్ స్కూల్, ఆంధ్ర షుగర్స్‌లవద్ద ప్రముఖులు జెండాలు ఎగురవేశారు. పిల్లలకు మిఠాయిలు పంచారు. యథావిధిగా మేళతాళాలతో కాంగ్రెసు ఊరేగింపు జరిగింది.

కాళహస్తి

తాలూకా ఆఫీసువద్ద శ్రీ హనుమంతరావు (ప్రిన్సిపాల్) జాతీయపతాకను ఎగురవేశారు. శ్రీ యం. జి. మాదిక్ అధ్యక్షతవహించారు. పోలీసులు పతాక వందనం చేశారు. శ్రీ యస్. యల్. నరసింహం వందన సమర్పణం చేశారు. సుమారు 500 మంది పేదలకు అన్నదానంజరిగింది. టవున్ కాంగ్రెసుకమిటీ కార్యాలయంవద్ద పతాకము ఎగురవేయబడింది. సభకు శ్రీ అవిశ్నాగారి జయరామయ్య అధ్యక్షతవహించారు. పిల్లలకు మిఠాయిలు పంచారు.

పుత్తూరు

శ్రీ పి. మునిరెడ్డి పతాకోత్సవం జరిపించారు. కొటూరి పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఎ. వి. గోపాలనాయుడు సభకు అధ్యక్షతవహించారు. దేశనాయకుల పటాలతో ఊరేగింపు వైభవంగా జరిగింది. ఆటలపోటీలలో గెలుపొందిన బాలురకు బహుమతులు పంచారు. 200 మందికి అన్నదానము చేశారు.

మంగళగిరి

పంచాయతీ భవనమువద్ద అధ్యక్షులు శ్రీ రాఘవరావు కోటేశ్వరరావు పతాకోత్సవం జరిపారు. కాజ పంచాయతీ భవనంవద్ద శ్రీ పెద్దూరివెంకటకృష్ణయ్య పంతులు జాతీయపతాకను ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవము వైభవముగ జరుపబడింది. విద్యార్థినులు జాతీయ గీతాన్ని ఆలాపించారు. బాలబాలికలకు మిఠాయిలు పంచారు.

ఉండి

ఆయుర్వేద వైద్యశాలలో శ్రీ వాకదర్ల బ్రహ్మానందం జెండా ఎగురవేశారు. డా॥ బుద్ధిరాజు సరసింహరావు అధ్యక్షత వహించారు. క్రీయతులు నాగభట్లేశ్వరరావు, కొంతాచార్యులు (గ్రంథపాల) శ్రీ రామమూర్తి ప్రసంగించారు. శ్రీ కొరుమారి రంగనాయకులు వందన సమర్పణ చెప్పారు. పిన్నపెద్దలకు అల్పాహారం నిండు జరిగింది.

ఎమ్మిగనూరు

పురవీధులగుండా దేశభక్తుల చిత్రపటాలతో ఊరేగింపు జరిగింది. బాల బాలికలు పురజనులు పాల్గొన్నారు. ఊరేగింపుతరువాత బాల బాలికలకు మిఠాయిలు పంచారు. పంచాయతీ సమితి ఆవరణలో శ్రీ కె. ఆర్. హనుమంతరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. పలువురు ప్రముఖులు ప్రసంగించారు. శ్రీ కృష్ణమూర్తి బహుమతులు పంచారు.

వెంకటగిరి

జాతీయ పతాకను నాయకవద్ద శ్రీ కె. రామకృష్ణయ్య ఎగురవేశారు. తర్వాత జాతీయ పతాకను ఊరేగించారు. జనాభాటి. అబ్దుల్ రహమాన్ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ కె. యల్. నారాయణరావు ప్రసంగించారు. శ్రీ తిరువెంగడం నాయుడు వందనసమర్పణ చేశారు. శ్రీ పాదిరెడి వెంకటస్వామిరెడ్డి (యస్. యల్. ఎ.) సమితి అధ్యక్షావ సమితి కార్యాలయంపై పతాకమును ఎగురవేశారు. బాలబాలికలకు మిఠాయి పంచారు.

తాడేపల్లిగూడెం

పాఠశాల బాలబాలికలు జాతీయ జెండాలతో ఊరేగింపు జరిపారు. తాలూకా కాంగ్రెసు కార్యాలయం వద్ద అధ్యక్షులు శ్రీ సి. పెదకల జానిరెడ్డి, మండల కాంగ్రెసు కార్య

కులయాకు భారతి హైకమిషనర్ గా నియమితులైన శ్రీ ఐ. కే. పూరి మద్రాసునగరంలోని వివిధవాణిజ్యసంఘాల ప్రతినిధులను కలుసుకున్నారు. ఇందులో శ్రీ పూరి ఆంధ్రవాణిజ్య మండలి సభ్యులతోను, అధ్యక్షుడు శ్రీ ఎం.వెంకటరామయ్యశెట్టితోను మాట్లాడుతున్నారు.

దివాలా తీస్తున్న పాలైబ్యాంక్ డిపాజిటర్లకు సహాయం

రు.250లోపు డిపాజిట్ మొత్తాలుపూర్తిగా చెల్లింపు: లోక్‌సభలో మొరార్జీ హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : ప్రస్తుతం మూసివేసిన పాలై సెంట్రల్ బ్యాంక్‌లో చిన్న మొత్తాలను దాచిపెట్టుకున్న వారికి 250 రూపాయలవరకూ పూర్తిగా చెల్లిస్తారనీ, మిగిలిన వారికి ఉన్న ద్రవ్యాన్ని దామాషా ప్రకారం విభజించి పంచి పెడతారనీ, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో చెల్లడించారు.

ఈవిధమైన సహాయం చేయటానికి వీలుగా బ్యాంకింగ్ కంపెనీల చట్టాన్ని సవరించటానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్నట్లు శ్రీ మొరార్జీ తెలియజేశారు.

పాలై సెంట్రల్ బ్యాంక్ మీద లోక్‌సభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ దేశాయ్ ఇలా అన్నారు.

"సభ్యులు రిజర్వుబ్యాంకును గురించి పాలు చులకనగా మాట్లాడటం విచారకరం. మన దేశీయ ఆర్థిక వ్యవస్థను గురించి అతి జాగ్రత్తతో వ్యవహరించాల్సిన ఈసమయ ఆ ఆర్థికవ్యవస్థకు ఆలంబనమైన రిజర్వు బ్యాంకును చులకనగా చూడటం పొరపాటు. రిజర్వుబ్యాంక్ ప్రపంచంలోని మంచి బ్యాంకులలో ఒకటి అని చెప్పటానికి మనం గర్వించాలి. రిజర్వుబ్యాంక్ తన విధులను సరిగా నిర్వర్తించకపోయినా, పెడదారి పట్టినా మీరు నిందిస్తే నేను బాధపడను. కాని రిజర్వుబ్యాంకే చర్చ అత్యంత సమర్థనీయం. ఆగస్టు 5 వ తేదీన రిజర్వుబ్యాంక్ తీసుకున్న చర్యను తీసుకొని ఉండకపోయినట్లయితే రిజర్వుబ్యాంకు తన విధిని సరిగా నిర్వర్తించేది కాదు." అని శ్రీ మొరార్జీ అన్నారు.

1954 వ సంవత్సరం నుండీ పాలై బ్యాంకును పనిచేయనివ్వకుండా ఉండాల్సిందన్న సభ్యుల వాదానికి సమాధానం ఇస్తూ రిజర్వుబ్యాంక్ మొదటినుండీ పాలై బ్యాంకు అంశాలు లాభాలను సూచించటంలేదని అంటూనే ఉన్న ఉన్నదనీ అయితే పాలై బ్యాంకు అధికారులు తమ అంశాలు సరియైనవే అని వాదిస్తూ వచ్చారనీ అన్నారు.

చివరికి రిజర్వుబ్యాంకు బలవంతం మీదనే 1960 మార్చిలో పాలై బ్యాంకు తన ఆయవ్యయాల అంకణాను ప్రకటించిందనీ అందులో 14 లక్షల 50 వేల నష్టం కనిపించిందనీ శ్రీ మొరార్జీ అన్నారు.

పాలై బ్యాంకు 5కోర్ లక్షలమొత్తాన్ని ఋణాలుగా ఇచ్చిందనీ, ఇందులో 800 లక్షలు తిరిగిరానివనీ ఈ పరిస్థితిలో బ్యాంకు పనిచేయటం అసాధ్యమనీ శ్రీ మొరార్జీ అన్నారు. అయితే బ్యాంకును తిరిగి పనిచేయించటం పూర్తి మేనేజరును వేసిందనీ అతడు అధికారం స్వీకరించిన తరువాత బ్యాంకును మూసివేయవలసి రావటంవల్ల అనవసరంగా ఆ అధికారి రిజర్వుబ్యాంకు నిందలపాలయ్యారనీ శ్రీ మొరార్జీ అన్నారు.

దేశంలోని బ్యాంకులు సామ్యమైన విధానాలపై కృషి చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆలోచిస్తున్నదనీ, కొన్నికొన్ని బాంకులను కలిపి ఒకటిగా చేయాలని కూడా యోచిస్తున్నదనీ శ్రీ మొరార్జీ అన్నారు. అయితే ఈ బ్యాంకులు వస్తుతః పెద్ద స్థితిలో లేవనీ కాని ఎదడిని ఎదుర్కొగల శక్తిగలవనీ శ్రీ మొరార్జీ అన్నారు.

అంటే ఈబ్యాంకులు కూడా దివాలా తీస్తాయా అని శ్రీ సామ్నూర్ ప్రశ్నించారు.

"మీరు ఎంతగా కోరుకున్నా ఈ బ్యాంకులేవీ దివాలాతీయవు అని శ్రీ మొరార్జీ సమాధానం చెప్పారు.

పాలై బ్యాంకులో మొత్తాలను దాచుకున్న వారివిషయం ప్రస్తావిస్తూ వారి పట్ల తమ సానుభూతి తెలియచేశారు శ్రీ మొరార్జీ. అయితే వారికి తాము చేయకలిగింది అట్టే లేకపోయినా వీలైనంత త్వరలో లెక్కలు కట్టించి ఖాతాదారులకు వీలైనంత అధిక మొత్తాలను ఇప్పించగలమనీ ఇదివరకు ఉండే పూర్తి చెల్లింపు కనీసపరిమితిని పెంచి 250 రూపాయిలకు పెంచుతూ శాసనం చేయబోతున్నామనీ, అయితే బ్యాంకుఉద్యోగుల కివ్వాల్సిన జీతాలు మొదలుగాగల మొత్తాలను చెల్లించిన తరువాత మిగిలిన మొత్తాలనే ఇందుకు వినియోగపరచగలమనీ, పెద్ద ఖాతాదారులకు జామాబాబ్రకారం ఉన్న ధనాన్ని పంచటం జరుగుతుందనీ శ్రీమొరార్జీ చెల్లడించారు.

స్టేట్ బ్యాంక్‌లో విలీనం చేయాలి

పాలై బ్యాంకు చర్చలో పాల్గొంటూ శ్రీ ఎ. కె. గోపాలన్ పాలై బ్యాంకును స్టేట్ బ్యాంకులో విలీనం చేయాల్సిన అవసరాన్ని గురించి ఉద్ఘాటించారు. పాలై బ్యాంకుకూ శేరళ ప్రజలకూ గల సన్నిహిత సంబంధాన్ని వివరించి పాలై బ్యాంకు మూసివేతవలన శేరళలోని చిన్న చిన్న బ్యాంకు లనేకం మూసివేయవలసి వస్తుందని వివరించారు.

ఈ మూసివేత సందర్భంలో ప్రభుత్వ ఆర్థికశాఖ, రిజర్వుబ్యాంకు పాలై బ్యాంకు డైరెక్టర్లు ఉన్నారు కాబట్టి వీరు ఒకరినొకరు తప్పు పట్టుకుంటున్నారు కాబట్టి విచారణకు ఒక ఉన్నత సంఘాన్ని నియమించాలనీ, దానికి ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షుడుగా ఉండాలనీ శ్రీ గోపాలన్ అన్నారు.

ఖాతాదారులకు సత్వర సహకారం జరుగుటయే ముఖ్యమైనా తప్పు ఎవరిదో తేల్చవలసిన అవసరం కూడా ఉన్నదని శ్రీ గోపాలన్ అన్నారు.

బ్యాంకులను జాతీయం చేసేవిషయం ప్రభుత్వం పునరాలోచించాలని కోరుతూ కనీసం శేరళ బ్యాంకుల నన్నా జాతీయం చేయాలని శ్రీ గోపాలన్ అన్నారు.

పాలై బ్యాంకు మూసివేత కార్యక్రమం సత్వరంగా ముగించేందుకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తారని తెలుసున్నది. ఈ ప్రత్యేక అధికారితో కలసి స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా తిరువాన్కూరు బ్రాంచీ, స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియాలు పాలై బ్యాంకు ఇచ్చిన ఋణాలను పరిశీలించి అవి మంచివి అయిన సందర్భంలో వాటిని స్వీకరించి ఖాతాదారులకు సొమ్ము చెల్లించే ప్రయత్నం చేయాలని కూడా అనుకుంటున్నారు. ఇందువల్ల మంచి ఖాతాదారులకు వేలం జరుగుటలో కాపంలా పాలై బ్యాంకు మూసివేతవలన శేరళ ఆర్థిక వ్యవస్థ నష్టపోకుండా ఉండగలదని భావించబడుతున్నది.

ఈ చర్యవల్ల పాలై బ్యాంకు ఖాతాదారులకు రెండుమూడు నెలలలో కొంత ఆర్థిక సహాయం జరుగుతుంది. ఆ పైన మూసివేత నిర్వహణాధికారి వీలైనంత వరకూ వాటాలను కాపాడతారు. వారు కాబట్టి గలిగినప్పుడల్లా ఖాతాదారులకు అందచేసేవారిగా డబ్బు చెల్లించబడగలదు.

ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠము

కొవ్వూరు, (ప. గో. జిల్లా)

శ్రీ వా. జో. వేద సంస్కృత కళాశాలలో సంస్కృత వ్యాకరణ పండితులూ కావలసి ఆంధ్ర పండితులూ కావలసి యున్నారు. ప్రభుత్వమువారు నిర్ణయించిన వేతనము లాభగలదు. అభ్యర్థనాపత్రములు 31-8-60 లోగా చేరవలెను. ఒక ప్రతి ఆంధ్ర విశ్వవిద్యాలయము రిజిస్ట్రారుగారికికూడ పంపవలెను.

వే. వెం. సు. అప్పారావు,
కరస్పాండెంటు.

రాజమండ్రి మునిసిపాలిటీ

రాజమండ్రి పురపాలక సంఘ పని వారికి సమ్మె యిచేయుటకు దుస్తులు బగ్గరా నిమిత్తం బూ మిసుక వివరముల ప్రకారం బట్టలు కావలెను. సదరు బట్టలు సరఫరాచేయుటకు వివరములతో సీలు వేసిన టెండర్లు రు. 25 లు డిపాజిట్టు మునిసిపల్ ట్రెజరీలో జమకట్టి, ది 31-8-60 తేదీ సాయంకాలం 4 గంటల లోపున మ్యునిసిపల్ కమిషనరు గారికి అందచేయవలెను. సదరు టెండర్లు అదేరోజున 4-30 గంటలకు కమిషనరు గారిచే తెరువబడును.

1. నిలకడ అయిన కంగు గలవి 7 గజముల పొడవు, 45 అం. వెడల్పుగలవి, 40 కెంపురు కడుగు చేర మూలంలో నేసినవి 470 చీరలు ఒక్కొక్క చీర ఎంత బరువు సరఫరా చేయవలెనో వివరములు తెలుపవలెను.
2. నిలకడ అయిన కంగుగల జాకెట్టుగుడ్డ ... 470 Kజములు.
3. మెట్టూరుపుల్లు యం. యస్. 81 ... 140 Kజములు.
4. నిలకడ అయిన కంగుగల పడుకుగుడ్డ వీరసగుడ్డ ... 500 Kజములు
5. విన్నీ కంపెనీ కాటీ, జిల్లా ...2,300 Kజములు
6. విన్నీ కంపెనీ కాటీవ్వెల్లు, శేర నేటీ ...1,400 Kజములు

మహమ్మద్ బషీర్ అహమ్మద్,
స్పెషల్ గ్రేడు కమిషనరు.

కడపటి ప్రదర్శనము

జాత్తా తలన చిత్రములు

ఈ వారములో: పనిలో మునిగిపోవు వేళలు; మిలాన్‌నందు జరిగిన అంతర్జాతీయ తలనచిత్ర ప్రదర్శనములో బహుమతి లాంటిన చిత్రం); గొప్ప మెజానమలు, ఆచార్య జగదీశ్ చంద్ర బోస్, కాశ్మీర్ ఉత్సవము (కలర్), దంతెలుల సూర్యోదయ పూర్తి సమాచారము, పవిత్ర హిమాచలములు మరియు ఇటీవలి భారత వార్తా-చిత్రములు. పూర్తి 6 నెలలకు. పిల్లల థియేటరు (మౌంటురోడ్), ప్రవేశం రు. 0-25 పని పిలు పోషకవాతం ప్రోగ్రాం మార్పు DA-60/808

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అఫ్ జుడికేచర్ ఒరిజినల్ సైడ్

దరఖాస్తు నెం: 67/1960

మెసర్సు ఎలెక్ట్రికల్స్ (మద్రాసు)లిమిటెడ్ వాలంటరీ లిక్విడేటర్లో సమ్మకంపెనీ) విషయములో శ్రీ. వి. ఎస్. ప్రకాశరావు, లిక్విడేటర్-మెసర్సు ఎలెక్ట్రికల్స్ (మద్రాసు),లిమిటెడ్ కాకినాడ- దరఖాస్తుదారు.

1. శ్రీ గండి వీరాస్వామి రిటైర్డ్ ఎకౌంటు జనరల్ కంపెనీ రాజమండ్రి, తనకుగా నున్న, పూర్తిగా సొమ్ము చెల్లించిన షేరుదారుల, కాంట్రిబ్యూటర్ల తరఫునను,
2. గొల్లపోట అచ్యుతరామయ్య, రామారావుపేట, కాకినాడ,తనకు గానున్న కాల్ సొమ్ము యింకా కొంత కాకియున్న షేరుదారుల, కాంట్రిబ్యూటర్ల తరఫునను.

—రెస్పాండెంట్లు.

పై పిటిషనరు, పై పిటిషన్ జాబితాలు చేస్తూ, (i) కంపెనీ వైండింగ్ చేయుటలో లిక్విడేటర్ ప్రతిపాదించిన, ఇన్స్పెక్షన్ కమిటీ అనాదించిన స్కీమును న్యాయముగా వ్యవహరించుటకు తగుదని అలోచించి తీర్చాలంటే రాదనియు, (ii) వైండింగ్ విషయములో పరిష్కారపట్టియు, కంపెనీ వైండింగుకు అనుకూలమైనట్టియు సుఖ్యంగా కాంట్రిబ్యూటర్లకు ఆర్థికమైన నష్టాలు కలుగుకు లువ్వకూడదనియు (iii) యీ దరఖాస్తు ఖర్చులు కంపెనీ ఆస్తుల నుండి లిక్విడేటర్‌కు దొరుకుకు యిష్టరాదు వగైరా విషయముల వివరించి గోరుతూ దరఖాస్తుచేసినారు గాన, సదరు దరఖాస్తు అర్జంటు 2-9-60 తేదీన విచారణకు తీసికొనబడును. ఇందుకు అనుకూలంగా జాబితాలు చేసిన పిటిషనర్ వారి వకీలు కావలసినవారు యీ క్రింది సంతకందారు వారి అడ్రసు నుండి నిర్ణయించిన పొమ్ము చెల్లించి పొందవచ్చును.

జి. వెంకటేశం, అడ్వకేటు,
హిమాయత్ నగర్, హైదరాబాద్.

WRESTLING

దారా-వెంచెఫ్-కింగ్‌కాంగ్

ఆగస్టు 26 శుక్రవారం పోటీ చేస్తున్నారు.

1960 అఖిలభారత కుస్తీపోటీలు

దారాసింగ్ (భారత చాంపియన్) V జీన్ మర్ఫీ (ఆస్ట్రేలియా)
కింగ్‌కాంగ్ (మిడిల్ ఈస్ట్ చాంపియన్) V జార్జి వెంచెఫ్ (రష్యన్ చాంపియన్)
అజిత్ సింగ్ (ఇండియా కుస్తీ చాంపియన్) V మెహర్‌దీన్ (స్టార్ ఆఫ్ ఇస్లాం)
లార్డ్ ఎడ్వర్డు (ఇంగ్లాండ్) V వాడి ఆయూబ్ (సౌదీఅరేబియా)

రెఫరీ: దల్‌జీత్‌రావు

టికెట్లు: రు. 8; రు. 5; రు. 3 (పర్సు); రు. 2; రు. 1.

సాల్టు కొటార్సు గ్రౌండ్స్ (మద్రాసు)

(అడ్వాన్సు బుకింగునకు, వివరములకు స్టేడియంవద్ద తెలిసికోవలెను.)

రాజధానిలో పడుపువృత్తి

మహబూబ్ మెహిందీ ప్రాంత ప్రజల ఆందోళన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23: మహబూబ్ మెహిందీ, ఆ పరిసర ప్రాంతాలలో నివసించేవారు వ్యభిచార గృహాల పునఃస్థాపనకు వ్యతిరేకముగా ఒక ఊరేగింపు జరిపారు.

ఈ ప్రాంతంలో ఏడు ఇళ్ళలో కాపాపు వందమంది రూపాయలు పుట్టుట తెలుస్తోంది.

వివిధ వర్గాలకు వృత్తులకు చెందిన వారు ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపు ఆనంద్ గల్లీలో బయలుదేరి, ఓల్డ్ సికింద్రాబాదు మీదుగా చార్మినార్ పోలీసు స్టేషనుపరి అక్కడ ఈ వ్యభిచార గృహాలను తొలగించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ ఊరేగింపుకు పురపాలక సంఘం సభ్యుడు శ్రీ నజీరుద్దీన్ అహమద్ నాయకత్వము వహించారు.

మైసూరు రాష్ట్రంలో మూడో వంతు ప్రాంతంలో క్షామప్రమాదం

సహాయ కార్యక్రమాలకు డబ్బు మంజూరు

బెంగుళూర్, ఆగస్టు 23: మైసూర్ రాష్ట్రంలో దాదాపు మూడవవంతు ప్రాంతం తీవ్ర దుర్భిక్షాన్ని ఎదుర్కొంటున్నది. 18,750 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో సుమారు 37,85 వేల మంది ప్రజలు ఈ క్షామానికి గురి అవుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ కడిదాళ్ మంజప్ప చెప్పారు.

ఈ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనటానికి ప్రభుత్వం సమస్త చర్యలు తీసుకున్నదనీ, సహాయ కార్యక్రమాలతో పాటు ఈ సంవత్సరం మంజూరు చేయబడిన వివిధ నిర్మాణాలను ప్రారంభించవలసినదిగా ఉత్తరువు చేసినదనీ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి వివరం చేశారు.

మధ్య ప్రదేశ్ లో కొన్ని విద్యాన్ని ఈ వర్షాభావ ప్రాంతాలకు మళ్ళించవలసినదిగా ఆదేశించామనీ ఆహార నిలవలు తగ్గకుండా వెయ్యి టన్నుల గోధుమలను ప్రభుత్వం తెప్పించిందనీ క్రిమంజప్ప చెల్లడించారు.

ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవలసింది ప్రభుత్వానికి సలహా ఇచ్చే నిమిత్తం జిల్లా తాలూకా సలహా సంఘాలను ఏర్పాటు చేశామన్నారు.

బీజాపూర్ జిల్లాలో 8 తాలూకాలు రాయ్‌చూర్ జిల్లాలో 6 బెల్‌గామ్ జిల్లాలో 2 గుల్బర్గాలో కొంత భాగం, రాయ్‌చూర్ జిల్లాలో మొత్తం 9 తాలూకాలు బళ్ళారిజిల్లాలో మొత్తం 7 తాలూకాలు చిత్రదుర్గంజిల్లాలో 8 తాలూకాలు, తుంకూర్ జిల్లాలో 4 తాలూకాలు, హాసన్ పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు మంత్రి చెప్పారు. ఇంకా ఒక వారం రోజులపాటు ఇదే విధంగా వర్షాలు పడకపోతే కోలార్ జిల్లాలో కూడా కొంత ప్రాంతం దెబ్బతింటుందని ఆయన అన్నారు.

సహాయ కార్యక్రమాలకు రు 60 లక్షలు మంజూరు చేయబడ్డదని, తక్కావీ, భూమి అభివృద్ధిఋణాలుగా మరో రు 18 లక్షలు మంజూరైందనీ శ్రీ మంజప్ప తెలియజేశారు.

ఆగ్నేయాసియాకు 28 కోట్ల డాలర్లఅప్పు

అమెరికా సహాయం

వాషింగ్టన్ ఆగస్టు 22: కత ఆర్థిక సంవత్సరంలో ఆగ్నేయాసియా దేశాలకు అమెరికా అభివృద్ధి ఋణ సహాయనిధి 27 కోట్ల 90 లక్షల డాలర్లు అప్పుగా ఇచ్చింది. ఇందులో అధిక భాగం భారతపాకిస్తాన్,లకే లభించింది కత జూన్ 30 తో అంతమైన సంవత్సరంలో 26 దేశాలలోని ప్రభుత్వ, ప్రయివేటు రంగాలకు ఇచ్చిన 585 150000 డాలర్లు మొత్తంలో ఇది ఒక పెద్ద భాగం.

పంటల ధరల నిర్ణయానికి అధికారులతో సలహా సంఘం

పాటిల్ వెల్లడి: వ్యవసాయ విషయాలపై సలహాలకు రైతులతో మరో సంఘంఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 23: వ్యవసాయపంటల ఉత్పత్తి, ధరలనిర్ణయం, తదితరవిషయాలగురించి ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికి ఒక అధికారసంఘం వ్యవసాయదారులు అనధికార సభ్యులుగా ఉండే ఒక సంఘం నెలకొల్పాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఆహారమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడు లోక్‌సభలో చెల్లడించారు.

ఇంకా ఈ విషయమై శ్రీ కాచ. కాపాడి, శ్రీ రామనాథన్ చెట్టియార్ చేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ పాటిల్ ఇలా చెప్పారు.

"ఈ అధికారసంఘం టారిఫ్ కమిషనరే శాశ్వతమైన సంఘంగా పనిచేస్తుంది. వ్యవసాయదారుల సలహా సంఘంలో రాష్ట్రాల ప్రతినిధులు, వారందరు ఆర్థికవేత్తలు వుంటారు."

"మొదటి సంఘంలో అనధికార ప్రతినిధులను చేసే వీలులేదు. ఎందుకంటే ఆ సంఘం రోజువారీ చర్చలు జరిపేవాళ్ళే వుంటుంది."

ఈ సంఘాల ఏర్పాటు, నిర్మాణం గురించి ప్రణాళికాసంఘానికీ, ఆహార శాఖకూ భేదాభిప్రాయాలున్నాయా? అడగగా శ్రీ పాటిల్ బదులు ఇస్తూ ఇద్దరూ వ్యక్తులమధ్యే అటువుండటం సరైనదంటే ప్రణాళికా సంఘం, ఆహార మంత్రిత్వశాఖ ప్రభుత్వవిధానం అవలంబించటమని చెప్పారు.

శ్రీ కె. కె. శర్మ: వ్యవసాయ పరుగులపోటీసంఘంలో అనధికారులను చేరుతారా?

శ్రీ పాటిల్: మొదట్లో చేరుస్తామనుకున్నాను. కాని ఇప్పుడదేమీ ఇవ్వడు రెండుగా సంఘాలంటే. ఆ రెండూ వేరు అని చెప్పాను. అదివరకే పని చేస్తున్న అధికార సంఘానికి పూర్తి పని చేయగలిగిన అధ్యక్షుడు వుంటాడు.

శ్రీ కాచ: ప్రణాళికా సంఘానికి తప్పితే మిగిలిన వారిని ఇలా అసలు ప్రతి రెండుగా చేయటం జరిగిందా? అంటే పలువురు ఇచ్చేందుకు వ్యవసాయదారులలో అట్టి సంఘం ఏర్పరచే ప్రయత్నం చేయాలని ప్రణాళికా సంఘం, ప్రభుత్వం పైన, నిరంతరం పడుతుందని ప్రభుత్వానికి ఆ సంఘం తీసుకుపోగలదా?

శ్రీ పాటిల్: ప్రణాళికా సంఘం ఇప్పటికే చేయలేదు. వ్యవసాయదారులతో నిరంతరం సర్వేలు జరుపుతూ కోరిక. అందులో కొన్ని పంటలకు భూమిని కేటాయించటం, పంటలకు ఎకరాల పరిమితి నిర్ణయించటం చేరి వున్నాయి. ధరల నిర్ణయం అన్నది పరిష్కరించాల్సిన విషయాలలో ఒకటి మాత్రమే. ఈ రెండు సంఘాలు మనం కోరుకున్న పనిచేసి పెట్టుతాయి.

శ్రీ రంగా: వ్యవసాయదారులతో ఏర్పాటయే సంఘంలో వారికి ఎక్కువ సంఖ్యలో వుంటేట్లు చూస్తారా?

శ్రీ పాటిల్: రైతులను పూర్తిగా విశ్వసించకపోతే అధికోత్పత్తి జరగదనే నా దృఢవిశ్వాసం. కనుక ఆ సంఘంలో అధికారులు బలం పెరగనివ్వకుండా చూస్తాను.

ఆంగ్లభాషా ధ్యానం అవసరం

విద్యార్థులకు విద్యామంత్రి సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22: అమూల్యమైన విజ్ఞానానికి నిలయమైన ఆంగ్ల భాషను భారతీయ విద్యార్థులందరు తప్పకుండా నేర్చుకోవలసివుంది అని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు చెప్పారు.

భద్రూకా వాణిజ్య కళాశాల విద్యార్థిసమితిని ప్రారంభిస్తూ కేంద్ర ప్రభుత్వంతో సంబంధంవున్న మన రాజకీయ పెద్దలు సాధ్యమైనంత ఎక్కువ కాలం ఆంగ్ల భాషను నిలబెట్టటానికి కృషి చేస్తున్నారని విద్యామంత్రి తెలియజేశారు.

ఆంగ్ల భాషకు అంతర్జాతీయఖ్యాతి వుందనీ, ప్రపంచంపోకడ తెలుసుకోవాలని అనుకున్నవారు దానిలో పాండిత్యము సంపాదించటం అవసరం అన్నారు.

కళాశాలల్లో విద్యార్థి సమితులకు ఒక నమూనా నిబంధనావళిని తయారు చేయించాలని ప్రిన్సిపాల్ శ్రీ అనంతరాం చేసిన సూచనకు సమాధానముఇస్తూ విద్యాశాఖ డైరెక్టరు విద్యార్థి ప్రతినిధులను కళాశాల నిర్వాహకులను సమావేశపరచి అటువంటి నిబంధనావళి ముసాయిదాను తయారు చేయవచ్చునని శ్రీ పట్టాభిరామారావు చెప్పారు.

శ్రీ అనంతరాం స్వాగతోపన్యాసంలో కళాశాల భవననిర్మాణమునకు తృతీయప్రణాళికలో డబ్బు ఇప్పించవలసిందిగా కోరారు. శ్రీ బి. మధుసూదనరావు నివేదిక చదివారు. కార్యదర్శి శ్రీ జగదీశ్వర్ వందనము లర్పించారు.

గుంటూరు రోడ్లమీద ఆక్రమణల తొలగింపు

జిల్లాకలెక్టరు ఉత్తరువులు: నల్లచెరువుప్రాంతానికి కలప డిపోల బదిలీ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 26: జిల్లా కలెక్టరు శ్రీ జి. వి. ఎస్. మణి నేడు పట్టణ ప్రాంతాలను తనిఖీచేసి, అన్ని ఆక్రమణలను అందులోను గ్రాండు ట్రంక్ రోడ్డు, ఇతర ప్రధాన రహదార్ల మీద ఆక్రమణలనన్నింటిని తొలగించాలని గట్టి ఉత్తరువులు జారీచేశారు.

ట్రంక్ రోడ్డు మీదవున్న కలప డిపోలనన్నింటిని నల్లచెరువు ప్రాంతానికి తరలించాలని సూచించారు. రోడ్ల మీద కాలిబాటలవెంట సైకిళ్లను వుంచుతున్నందున నడిచి వెళ్లేవారికి ఇబ్బందిగా వుంది కనక, రద్దీవున్న కేంద్రాలలో మూడు వాలుగుబోట్ల సైకిల్ స్టాండులు పురపాలక సంఘంవారు ఏర్పాటు చేయాలని, ఇక్కడ స్వల్ప మొత్తాలలో ఫీజుతూకా వసూలు చేయవచ్చునని పురపాలక సంఘానికి జిల్లా కలెక్టరు సూచించారు. సైకిల్ స్టాండులు ఏర్పాటు చేయడంలో ఇక మూడు వాలున సంవత్సరాలలో మొదటగా సైకిళ్ల సంఖ్యను, పట్టణాభివృద్ధిని కూడా గమనించాలన్నారు.

అగ్రహారంలోని నల్లచెరువు ప్రాంతాన్ని సుందరంగా తీర్చాలంటే జిల్లా కలెక్టరు చక్కని పథకం రూపొందించారు. ఈ చెరువు చుట్టూ సుందరమైన ప్రకృతి దృశ్యాలు వున్నాయి. మధ్యలో ఒక లంకవుంది. దానిచుట్టూ లోతుచేసి, బోటు క్లబ్‌కు ఏర్పాట్లు చేయవచ్చు. ఉద్యానవనాల డైరెక్టరును సంప్రదించి కొత్తగా పుష్పాల మొక్కలనాటి గాంధీపార్కును ఆకర్షణీయంగా చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కూడా స్పెషల్ ఆఫీసరుకు జిల్లా కలెక్టరు సూచించారు. ఇలా ఈ పార్కును సుందరంగాచేసి, సాయంకాలం పౌరులకు చక్కనివిశ్రాంతి కేంద్రం చేయాలన్నారు. ప్రస్తుతం ఈపార్కు కళ విహీనంగా వుంది. ఈ పార్కులో వుంటున్న విచ్చుగాళ్లను, కబేళాలను తొలగించి చేయాలనికూడా కోరారు.

వివిధ శాఖల సమన్వయంతో జిల్లాకలెక్టరు శ్రీ మణి ఈ విషయాలు చెప్పినప్పుడు జిల్లా ప్రచార శాఖాధికారి శ్రీ జి.కృష్ణమూర్తికూడా వున్నారు.

రవీంద్ర జయంతి ఉత్సవాలు

ప్రభుత్వంమంత్రి కట్టిన ఆదేశాల ప్రకారం రవీంద్ర శతజయంతి ఉత్సవాలకుగాను జిల్లా సంఘాన్ని తన అధ్యక్షతను, జిల్లా విద్యాధికారి కార్యదర్శిగా ఒక సంఘాన్ని ఏర్పాటు చేశామని కూడా శ్రీ మణి చెప్పారు. దీనిలో జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కూదూరి వాగేశ్వరరావు (ఎం. ఎల్. సీ) శ్రీయుతులు సుద్దా సుందరరామం, కె. నరసింహశాస్త్రి (అమరేంద్ర)జంధ్యాల పాపయ్యశాస్త్రి (కరుణశ్రీ) సభ్యులుగావున్నారు. వీరు ఈ ఉత్సవాలకు నిధి వసూలుచేసి వైభవంగా ఉత్సవాలు జరిపిస్తారు: ఇందుకు వసూలు చేసిన నిధిలో 75 వంతులు రాష్ట్ర ప్రభుత్వానికి, మిగిలినది విశ్వభారతి శాన్తినికేతన్ నిధికి చెందుతుంది.

దేవాలయ ధ్వజస్తంభం ఇత్తడి తొడుగు చోరీ

వినుకొండలో కొండమీదవున్న ఆలయంలో రెండవ దొంగతనం

వినుకొండ, ఆగస్టు 23: ఇక్కడ కొండమీద వున్న శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానానికి ముందున్న ధ్వజస్తంభాన్ని ఎవరో పడగొట్టి, దానికి వున్న సుమారు కిలోన్నర బరువు గల కూడం వున్న ఇత్తడి తొడుగును పూర్తిగా వదలగొట్టి దొంగిలించారు. స్తంభం పైభాగాన వున్న ఇత్తడి గంటలను కూడా ఎత్తుకుపోయారు.

ఈనెల 18 వ తేదీ రాత్రి యీ సంఘటన జరిగింది. ఇంతకు ముందుకూడా కొండమీద వున్న శ్రీ రామలింగేశ్వరస్వామి వారి శిలా విగ్రహం, పార్వతి అమ్మవారి విగ్రహం ఎత్తుకుపోయారు. ధ్వజస్తంభం పడగొట్టి, దాని కింద వున్న డబ్బు అపహరించారు. ఆ తర్వాత ధ్వజస్తంభానికి ఇత్తడితొడుగు వేయించి ప్రతిష్ఠించగా ఇప్పుడే చోరీ జరిగినట్టు వినుకొండ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి శ్రీ జోగిపర్తి శ్రీ రామమూర్తి వ్రాస్తున్నారు.

తూత్తుకుడి సమీపంలో బోటు మునక

మధురై, ఆగస్టు 23: తూత్తుకుడి శివు సమీపంలో అంగరు చేపలిపున్న ఆర్. యస్. ఎంబరు అనే కాకనుంచి కొన్నను దింపుతుండగా ఇ. ఎ. కైటర్ అనే ఒక బోటు మునిగి పోయింది. ఈ సంఘటన 20 వ తేదీన జరిగింది. ప్రాణాలు రక్షించుకోగా ఈ ప్రమాదం సంభవించిందటా. బోటులో వున్నవారు సముద్రంలోకి దూకేశారు. వారిని ప్రక్కనే వున్న ఇతర నావికులు కాపాడారు. ఈ బోటు మునగటం వల్ల రు 75 వేల నష్టం సంభవించిందని అంచనా వేశారు. చిట్టచివరి సారిగా ఆ బోటు 80 టన్నుల బొగ్గును కాకనుంచి తీసుకొని వస్తున్నట.

గుంటూరు రోడ్లమీద ఆక్రమణల తొలగింపు

జిల్లాకలెక్టరు ఉత్తరువులు: నల్లచెరువుప్రాంతానికి కలప డిపోల బదిలీ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 26: జిల్లా కలెక్టరు శ్రీ జి. వి. ఎస్. మణి నేడు పట్టణ ప్రాంతాలను తనిఖీచేసి, అన్ని ఆక్రమణలను అందులోను గ్రాండు ట్రంక్ రోడ్డు, ఇతర ప్రధాన రహదార్ల మీద ఆక్రమణలనన్నింటిని తొలగించాలని గట్టి ఉత్తరువులు జారీచేశారు.

ట్రంక్ రోడ్డు మీదవున్న కలప డిపోలనన్నింటిని నల్లచెరువు ప్రాంతానికి తరలించాలని సూచించారు. రోడ్ల మీద కాలిబాటలవెంట సైకిళ్లను వుంచుతున్నందున నడిచి వెళ్లేవారికి ఇబ్బందిగా వుంది కనక, రద్దీవున్న కేంద్రాలలో మూడు వాలుగుబోట్ల సైకిల్ స్టాండులు పురపాలక సంఘంవారు ఏర్పాటు చేయాలని, ఇక్కడ స్వల్ప మొత్తాలలో ఫీజుతూకా వసూలు చేయవచ్చునని పురపాలక సంఘానికి జిల్లా కలెక్టరు సూచించారు. సైకిల్ స్టాండులు ఏర్పాటు చేయడంలో ఇక మూడు వాలున సంవత్సరాలలో మొదటగా సైకిళ్ల సంఖ్యను, పట్టణాభివృద్ధిని కూడా గమనించాలన్నారు.

అగ్రహారంలోని నల్లచెరువు ప్రాంతాన్ని సుందరంగా తీర్చాలంటే జిల్లా కలెక్టరు చక్కని పథకం రూపొందించారు. ఈ చెరువు చుట్టూ సుందరమైన

గంటల పంచాంగం

శార్వరినామ సం॥ భాద్రపద శు॥ తదియ
1960 సం॥ ఆగస్టు 25 గురువారం
గు॥ తదియ ప. 8-40 ఉత్తర
ఉ. 7-31 వర్జ్యం సా. 4-35 ల 5-31 వ.
శు॥ చవితి ఆగస్టు 26 శుక్రవారం
శు॥ చవితి ప. 8.10 హస్త ఉ. 7-51
వర్జ్యం ప. 8-50 ల 5-25 వ.

ఆంధ్రపత్రిక

ఒకటేఖరీదు మొదలించిన
పత్రికల యత్రియము తన సమంబుక కగు వా
కొంటుంకు మరి పేరుమరికి
పత్రికలుకు కరమకల్పకపత్రికం కెల్లన్
(మహాభారతము)

శార్వరినామ సం॥ భాద్రపద శు॥ తదియ
గురువారం

తృతీయ ప్రణాళిక

మొన్న పార్లమెంటులో తృతీయ ప్రణాళికముసాయిదాపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చను ప్రణాళికా మంత్రి శ్రీ నందాగారు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ప్రారంభం చేశారు. అందుకు కారణం వున్నదేమో అనిపిస్తున్నది. ఎందు చేతనంటే, శ్రీ నెహ్రూ ప్రసంగాన్ని బట్టి తృతీయ ప్రణాళికా కాలంలో తిరిగి కంట్రోళ్ళు వచ్చేట్లే కన్పిస్తున్నవి. ఇది ముఖ్యమైన అంశం; కష్టమైన అంశం; అందు చేత ఆ ప్రకటన ప్రధాన మంత్రి నోటిమీదుగా జరిగితే బాగుంటుందన్న నిర్ణయం జరిగి వుండవచ్చు.

ఇంతేగాక, ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగంలో ఇంకో క్రొత్త విషయం కూడా వుంది. ఇంతవరకు ప్రణాళికా పద్ధతిని అభివృద్ధి అంటే ఏయే పరిశ్రమలకు ప్రాధాన్యం ఇచ్చి ముందు స్థాపించడమూ, వేటిని తర్వాత స్థాపించుకోవడమూ నిర్ణయించుకొని ఆ విధంగా పని జరుపుకుంటూ వుండడం అని అంతా అర్థం చేసుకుంటున్నారు. ప్రణాళికా పద్ధతిని ప్రపంచించిన అర్థిక వేత్తలు గూడా ఆ పద్ధతిని "ప్రాధాన్య క్రమ నిర్ణయ శాస్త్రం" అని నిర్వచించి వున్నారు. కాని ఇప్పుడు శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో, "ఇక్కడ దీనికి, దానికి ప్రాధాన్యాన్ని, ప్రాథమ్యాన్ని చేకూర్చడం అంటూ లేదు. ఒకటి లేకుండా, ఇంకోటి అభివృద్ధి చెందదు," అన్నారు. దీని అర్థం ఏమిటి? అభివృద్ధి కార్యక్రమాలలో ప్రథమస్థాన నిర్ణయ విధానానికి గూడా స్వస్తి చెబుతారనేనా? అట్లా చెప్పేపక్షంలో తద్వారా ఏర్పడే అభివృద్ధిపద్ధతి ఏమైనా అవుతుందిగాని 'ప్రణాళికా పద్ధతి అభివృద్ధి' మాత్రం కాదు. ఇది శ్రీ నెహ్రూ ప్రసంగంలోని రెండో క్రొత్త విషయం.

మూడో విషయం కూడా ఇంకొకటి వుంది. ప్రణాళికా పద్ధతి ననుసరించి అభివృద్ధికార్యక్రమం మొదలైన ఇంత కాలానికి ప్రధాని శ్రీ నెహ్రూ ఒక్క విషయాన్ని గ్రహించారు. జాతీయాదాయంలో చేకూరిన అభివృద్ధి సమంగా విభాగం చెందడం లేదని వారు గ్రహించారు. మరి ఈ ప్రణాళికలన్నీ వేస్తున్నది ఈ సమవిభాగం కోసమే కదా! అది దేశంలో ఎక్కడా జరుగుతున్నట్లు కన్పించడం లేదని, మొదటి ప్రణాళిక ఫలితాలు తేలిననాడే ఆర్థికవేత్తలు కొందరు స్పష్టంగా పేర్కొన్నారు. కాని ఆ సత్యాన్ని అభివృద్ధి పథకాలు గ్రహించడగ్గదానికి మరో ఐదు సంవత్సరాలు పట్టింది. అయినా అది ఎందుకు ఇట్లా జరుగుతున్నదో ఇంకా ఎవరికీ అవగతం కాలేదు. అందుకే ప్రధానమంత్రి నిపుణుల సంఘాన్ని ఒకదాన్ని వేసి ఈ విషయాన్ని పరిశీలించవలసి వుంటుందని సూచిస్తున్నారు. ఈ సూచన మంచిదే. కాని, ఇంత కాలంగా ప్రణాళికాసంఘం, ప్రణాళికాసంఘం కాలూకు నిపుణుల బృందాలు ఏమిచేస్తున్నట్లు? దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతూవుంటే ఆ అభివృద్ధి సమంగా సాగుతున్నదో లేక అసమంగా సాగుతున్నదో పరిశీలించుకోనక్కరలేదా? ఇప్పుడు ఈ ప్రశ్న రాగా అసలు ఈ ప్రణాళికా పద్ధతిలో ఈ దేశం పనిచేసిందా లేదా అనే అనుమానం కూడా కల్గుతున్నది. అంటే మన ప్రణాళికా పద్ధతిలో ప్రభావయిష్టం అని కూడా తేలుతున్నది. ఈ పద్ధతి నవ్యమైనదే అయితే జాతీయ ఆదాయ విభాగాన్ని గూర్చి పది సంవత్సరాల అనంతరం ఇప్పుడు ఈ అనుమానం రావలసిన అవసరం లేదు. అనుమానం వచ్చింది అంటే అందులో ఏదో పెద్ద దోషం వున్నదనే అర్థం. ఆ దోషాన్ని లోలగించనంత కాలం మన అభివృద్ధి ఇట్లాగే గుడ్డి ఎద్దు చేనులో పడినట్లు సాగుతూ వుంటుంది.

ఆ దోషం ఏమిటి? ప్రణాళికా సంఘంగాని, ప్రభుత్వంగాని దేశపరిస్థితులను ఎరిగి కార్యక్రమాలను నిర్ణయించడం లేదు. ఈ కార్యక్రమాలలో దేనికి ప్రాధాన్యం ఇవ్వాలో, దేనికి ఇవ్వవక్కరలేదో, తెలిసి వ్యవహరించడం లేదు. సామాజిక వ్యవస్థలోనేమి, ఆర్థిక వ్యవస్థలోనేమి ప్రవేశపెడుతున్న సంస్కరణలన్నీ ఇట్లాగే పరిస్థితులకు విరుద్ధంగా వుంటున్నవి. ఇందుకు భూమి సంస్కరణలు ఒక ఉదాహరణం; అంతరిక్షి సిద్ధాంతప్రియులని ఏవేవో విమర్శలు ఖిసీ శ్రీ ప్రధాన మంత్రి గూడా ఈ భూమి సంస్కరణల దగ్గరకు వచ్చేసరికి తాను పట్టినకుందేటికి మూడే కాళ్ళు అన్న పద్ధతిలో వ్యవహరిస్తున్నారు. ఇంతవరకు వచ్చిన భూమి సంస్కరణలను ఒక్కసారి స్థూలంగా పరిశీలించిన ఎవరికైనా సరే అవి అధికోత్పత్తికి ఎంతమాత్రం దోహదం కల్పించేవి కావని తెలుస్తుంది. ఆ తెలియక పోవడం సిద్ధాంతం మీద గుడ్డి ప్రేమవల్లనే అని అంటే దోషం కాదు.

ఇట్లా మన ప్రణాళికలు దోమ భూయిష్టమై వున్నాయి గనుకనే ఎక్కడ చూచినా కొరతలు కన్పిస్తున్నాయి; ధరలు అదుపులోకి రావడం లేదు. తిరిగి కంట్రోళ్లను విధించడాన్ని గూర్చిన ఆలోచనలు ప్రారంభం అవుతున్నాయి. ప్రధాన మంత్రి అయితే ఈ కంట్రోళ్ళు ప్రత్యేక వస్తువరిమితంగా వుంటుందని అంటున్నారు గాని అందువల్ల కల్గేలాభం ఏమిటో స్పష్టంగా చెప్పలేక పోతున్నారు. కంట్రోళ్ల వల్ల ధరలు తగ్గించవచ్చునన్న సిద్ధాంతం ఎప్పుడో పరాస్తం అయిపోయింది. కంట్రోళ్ళ వల్ల 'బ్లాక్ మార్కెట్లు' ఏర్పడడం, అక్రమంగా ధనం కొద్ది మంది చేతుల్లోకి పోవడం, ప్రజలు నానా ఇబ్బందులు పడడం, లంచగొండితనం ఎక్కువ కావడం తప్ప వేరేలాభాలు కల్గుతాయని ఇంతవరకు ఈ దేశంలో రుజువు కాలేదు. తిరిగి ఇప్పుడు పాలకుల దృష్టి ఆ కంట్రోళ్ల మీదికి పోతున్నదంటే ఏమనుకోవాలి? మన మనస్సులకు పాత ఆలోచనలు తప్ప, కొత్త ఆలోచనలు తట్టడం లేదు; అనగా మన దేశ పరిస్థితులను క్షుణ్ణంగా అవగాహన చేసుకొని వ్యవహరించడం లేదు. ఆ పరిస్థితులు తెలిస్తే ఆ పరిస్థితుల పరిష్కారానికి అయిన మార్గాలు గూడా వాటియందే కన్పిస్తాయి. ఇప్పుడు ఈ పరిష్కార మార్గాలు మనకు బూజుపట్టిన సిద్ధాంతాలలో నుండి లభిస్తున్నాయి. అదే మన కష్టాలన్నింటికీ కారణం అవుతున్నది.

రాజీ సాధనకు మరొక ప్రయత్నం

(1 వ పేజీ తరువాయి

కాగలదని తలుస్తున్నాను.

డాక్టరు చెన్నారెడ్డి మాట్లాడుతూ ఐకమత్యాన్ని అనేది ఒక్క ఎన్నికల సంఘ నిర్మాణముతో రాదనీ ప్రదేశ్ కాంగ్రెసు, మంత్రివర్గములోని సర్దుబాట్లతోనే అది సాధ్యమనీ తెలియజేశారు.

శ్రీయుతులు అల్లూరి బాపినీడు, చదలవాడ పిచ్చయ్య, కొండా లక్ష్మణ్, వల్లూరి బసవరాజు, జి. వి. నరసింగరావు, బొమ్మకంటి సత్యనారాయణరావు ప్రభృతులు మాట్లాడారు.

ఉభయవర్గాల వారు ఎవరికీ వారు రాజీకి సంసిద్ధమంటూనే వున్నారు గాని క్రియకు వచ్చేందానికి వచ్చేసరికి అది సాధ్యమగావడము లేదని కొందరు సూచించారట. సమావేశ ఫలితముగా రాజీ సాధనకు ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఇవాళ పల్లికి వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును, మంత్రి కోసు బ్రహ్మానందరెడ్డిని, ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యను కలుసుకుంటున్నామన్నారు.

"ఎక్కడైతే రాజీసంధాన ప్రయత్నం అడ్డం వచ్చిందో అక్కడనుంచి నేను అందుకొని రాజీకి యత్నిస్తాను. రాజీ సాధించగలిగినా సంతోషిస్తాను. లేదా హృదయపూర్వకమైన కృషి చేయగలిగాను అనే తృప్తిని పొందుతాను. ఆఖరు తుదముదాకా నేను ఈ కృషి చేస్తూనే వుంటాను." అని సమావేశము పూర్తి అయ్యాక ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

నియాన్నా, ఆగస్టు 28; సోవియెట్ విదేశాంగశాఖ మంత్రి శ్రీ మాలిటాఫ్ నియాన్నాలోని అంతరాతీయ అణుశక్తిసంస్థలో సోవియెట్ ప్రతినిధిగా నియమించబడినట్లు నేడిక్కడ అధికారప్రకటన చేయబడింది.

శ్రీ మాలటాఫ్ ప్రస్తుతం మంగోలియాలో సోవియెట్ రాయబారిగా పని చేస్తున్నారు.

కోకినాడ స్టేషన్ కాకినాడగ మార్పు

రైల్వే అధికారుల ఆమోదం

న్యూఢిల్లీ ఆగస్టు 23: ఆంధ్రప్రభుత్వ కోరికను పురస్కరించుకొని "కోకినాడ" రైల్వేస్టేషన్ పేరును "కాకినాడ"గా మార్చేటానికి రైల్వే అధికారులు అంగీకరించారని నేడు న్యాయిలియ చేశారు.

ఉత్తరప్రదేశ్‌లో కలరా: 1400 మంది దుర్మరణం

లక్నో, ఆగస్టు 23: జూలై 16-వ తేదీనుండి ఆగస్టు 6-వ తేదీ వరకూ మూడువారాలలో గ్రహణి, కలరా వ్యాధులవల్ల 1400 మంది ఉత్తరప్రదేశ్‌లో చనిపోయారని అధికారరీత్యా తెలియవచ్చింది.

ఈ వ్యాధులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయనీ, దాదాపు నాలుగు వేలమంది పైగా వీటికి గురి అయ్యారనీ తెలుస్తున్నది.

దేశాన్ని పారిశ్రామికంచేస్తే ప్రజలకు అష్టకష్టాలు తప్పవు

కమ్యూనిస్టు పెట్టుబడిదారీపద్ధతులుమనకు తగవని లోక్‌సభలో కృపలాని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 23: "భారత దేశాన్ని పారిశ్రామికం చేయాలనే కోరిక అభిలషణీయమైనా, పెట్టుబడిదారీ, కమ్యూనిస్టు దేశాల ప్రజలు అనుభవించిన కష్టాలకు మనం కూడా గురికాక తప్పదు. పెట్టుబడిదారీ దేశాలలోని ధనికులు మరింత ధనికులయ్యారు. కమ్యూనిస్టు దేశాలలోని ప్రజలు వ్యక్తి స్వాతంత్ర్యాన్ని కోల్పోవటమే కాక, వారి ఆదాయాలలో వ్యత్యాసం పెచ్చు మీరిపోతూన్నది" అని ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ నేడు లోక్‌సభలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మూడవ ప్రణాళికను తేబ్జేటేముందు రెండవ ప్రణాళిక విజయాలను పటిష్టం చేయవలసిందని ఆచార్య కృపలానీ ప్రభుత్వాన్ని కోరారు.

మూడవ ప్రణాళిక ముసాయిదా గురించి లోక్‌సభలో మాట్లాడుతూ శ్రీ కృపలానీ ఇంకా ఇలా అన్నారు: "పెరిగిపోతున్న ధరలు, పన్నులు, ద్రవ్యోల్బణం ప్రజలకు విశ్రాంతి లేకుండా చేసివేస్తున్నాయి. ప్రస్తుతరం వారికైనా సుఖపడనీయండి."

ప్రభుత్వం ప్రజల సహకారాన్ని పొందాలని, ద్రవ్యోల్బణ ఒత్తిడినంతా రూపుమాపాలని, నిరుద్యోగ సమస్యను సరిగా పరిష్కరించాలని నేటి చర్చలో సభ్యులు సూచించారు.

మూడవ ప్రణాళికలోని "ధరల స్థిరీకరణ" అనే ప్రకరణం గురించి మాట్లాడుతూ శ్రీ కృపలానీ "అది అర్థికశాస్త్రాన్ని అధ్యయనం చేసే డిగ్రీ విద్యార్థుల పరీక్షల చదువులకు ఉపయోగిస్తుందే కాని, ధరల స్థిరీకరణలకు మూడవప్రణాళిక ముసాయిదా దోహదం చెయ్యదు" అన్నారు. తన సమస్యను సరిగా పరిష్కరించకపోతే ప్రణాళిక తలక్రిందు లవుతుంది అని ఆయన హెచ్చరించారు.

ప్రస్తుత పరిస్థితులనా వ్యవస్థ పూర్తిగా మారితేనేగాని ప్రజాసహకారం లభించదు అని శ్రీ కృపలానీ స్పష్టం చేశారు.

"ప్రణాళికా లక్ష్యాలు ప్రజలందరికీ అర్థమయితేనే వారిలో ఉత్సాహం కలుగుతుంది" అని శ్రీ ఎ. జి. కాజ పాయీ (జన సంఘం) అన్నారు.

సామ్యవాద స్థాపనే మా లక్ష్యం అని ప్రధాని ప్రకటించినంత మాత్రాన సరిపోదని, ఏ రకమైన సామ్యవాదాన్ని పాటించాలనుకుంటున్నారో, అది ప్రజలకు విస్పష్టం కావాలని శ్రీ కాజ పాయీ అన్నారు.

మూడవ ప్రణాళిక ముసాయిదాలో "సామ్యవాదం" అనే పదమే ఎక్కడా కనిపించటం లేదని కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు శ్రీ హీరేన్ ముఖర్జీ ఆక్షేపించారు.

మొదటి రెండు ప్రణాళికల లోని అదనపు ఆదాయం ఏమైనదీ ప్రధాని త్వరలో తెలియజేస్తారని తాను (శ్రీ ముఖర్జీ), శ్రీ ఎ. సి. గుహ (కాంగ్రెసు) ఆశిస్తున్నామన్నారు.

ప్రణాళికకు అవసరమైన సాధన సంపత్తిని సమకూర్చుకునే అంశాలను ప్రణాళికా సంఘం అలక్ష్యం చేసిందని శ్రీ సి. డి. పాండే (కాంగ్రెసు) అనగా, అదనపు పన్నులకు అవసరమేమో తెలియదని శ్రీ పి. కె. దియో (గణతంత్ర) అన్నారు.

సంపత్తి విభజనలోని వైషమ్యాలను తొలగించేందుకు కూడా ప్రత్యక్షపు పన్నుల విధానాన్ని సమర్థించదగులని శ్రీ సుబా అంటూ, ప్రభుత్వం ఈ వ్యత్యాసాలను తగ్గించలేదు సరికదా, మరింతగా విస్తృతం చేసింది అన్నారు. ఉదాహరణకు "నిగమములు విదుయాంలో నేమి, క్రొత్త పరిశ్రమలను నెలకొల్పడంలో నేమి పాతవారికి రాయితీలు ఇయడం జరిగిందికాని, కొత్తవారికి ప్రోత్సాహం కలుగలేదు" అని శ్రీ గుహ అన్నారు.

దక్షిణ భారతదేశాన్ని (బ్రిటిషు పరిపాలనలో నేగాక) స్వాతంత్ర్యం వచ్చిన 18 సం॥ అనంతరం కూడా ప్రభుత్వం అలక్ష్యం చేస్తోందని శ్రీ ఇ. వి. కె. సంపత్ (ద్రవిడ మున్నేట్ర కజగం - ముద్రాసు) ప్రకటించారు. ఉదాహరణకు తూర్పు కడి నాకాలియాభివృద్ధి ఇంతవరకు జరుగలేదు. దక్షిణ భారతదేశంలో క్రొత్త రైల్వే లైన్లు వేయటానికి సంకల్పించలేదు. భారీ పరిశ్రమలను నెలకొల్పలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఎరువులఫ్యాక్టరీ నిర్మాణం జరుగలేదు. చిన్న పరిశ్రమలకు ముడిపదార్థాల సంపకంలోని చిక్కులు విడిపడలేదు. "అన్ని చిన్న విషయాలనుండి భారీ సమస్యవరకు అన్ని పెద్దవిషయాలవరకు దక్షిణభారతాన్ని అలక్ష్యం చేసివేసింది ప్రభుత్వం" అని శ్రీ సంపత్ అన్నారు.

ధరలను అదుపులోకి తేవాలని, ఆహారోత్పత్తిని అధికం చేసేటందుకు తగినంత ఎరువును దిగుమతి చేయటం కాని, ఇక్కడే ఉత్పత్తి చేయటం కాని జరగాలని శ్రీ కె. ఎస్. రామస్వామి (కాంగ్రెసు - ముద్రాసు) అన్నారు.

భామరాజనగర్ - సత్యమంగళం నిర్మాణం జరగాలని, సేలం - కొయంబటూరు లైనులవని ప్రారంభించాలని, తూర్పు కడి నాకాలియాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ రైల్వేలైనులను స్థాపించే విషయంలో దక్షిణ భారతదేశాన్ని అలక్ష్యం చేస్తున్నారు-అని శ్రీ రామస్వామి విస్పష్టం చేశారు.

కాంగో అంతటా పెద్ద పెట్టున యుద్ధం

కసై రాష్ట్రి అధ్యక్షుని హెచ్చరిక

బక్వాంగా (కాంగో,) ఆగస్టు 24: కాంగోలో త్వరలో భారీ ఎత్తున యుద్ధం సాగగలదని క్రొత్తగా ఏర్పాటయిన కసై రాష్ట్రం అధ్యక్షుడు ఆల్బర్ట్ కలోంజీ ప్రకటించారు. కాంగో సైన్యాలు విడుదుమయినా కసై రాష్ట్రంపై దూకగలవని తాము అనుకుంటున్నట్లు విలేకరులకు తెలిపారు.

అంతకుముందు కమినా అనే స్థానం వద్ద ఒక బెల్జియం మేజరు కూడా ఈ వార్త చెప్పాడు. తోటి బెల్జియం వాసుల ప్రాణాలు కాపాడాల్సిన అవసరం వున్నదన్నారు. కసై రాజధానులలువాబర్గులో కాంగో సైన్యాలు 22 వ తేదీన ప్రవేశించాయన్న వార్తపై వ్యాఖ్యానిస్తూ కలోంజీ అలా అన్నారు. ప్రస్తుతం ఈయన ప్రధాన కార్యస్థానం బక్వాంగాలో వున్నది. రాజధానికి ఇది 120 మైళ్ళ దూరం.

అవసరమయితే వచ్చి సహాయ పడాల్సిందిగా కటాంగా సైన్యాలను కోరుతామని కూడా కలోంజీ చెప్పారు. అది అంతర్యుద్ధం కాబోదని, భారీ ఎత్తున రెండు సైన్యాలమధ్య జరిగే యుద్ధమని, బహుశః అప్పుడు సమితి జోక్యం చేసుకోవచ్చునే తమ అభిప్రాయం వెల్లడించారు. ఒక్క కటాంగా సహాయాన్నేగాక అవసరమైతే విదేశీ సహాయం కూడా కోరుతామని, అప్పుడే విదేశీదళాల సేకరణకై ఇద్దర్ని లండనుకు, అమెరికాకు, పంపామని వివరించారు.

ఒంగోలుకు గుండ్లకమ్మ నీరు సరాసరి సప్లై

ప్రభుత్వం ఉత్తరువు: రోజుకు రెండులక్షలగ్యాలనుల సరఫరాకు ఏర్పాట్లు

ఒంగోలు, ఆగస్టు 23: పట్టణంలో నీటిసప్లయి ప్రస్తుతంఏర్పడిన దుస్థితిని నివారించడానికిగాను గుండ్లకమ్మనదినుంచి మూలూలు నీటిని రంగారావు చెరువుకు పంపుచేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువుచేసింది: గుండ్లకమ్మనుంచి పట్టణానికి శాశ్వతంగాఉండేపంపుల ఏర్పాటు ఇంకా పూర్తికానందున, రంగారావుచెరువునుంచి పట్టణంలోని పంపులకు "కనెక్షన్" పూర్తిఅయినందున ఈ ఏర్పాటుచేశారు.

ఈసందర్భంలోనే ప్రభుత్వం ఉత్తరువులు ప్రకారం సత్వరచర్యలు తీసుకొనడానికిగాను ప్రజారోగ్యశాఖ (హైదరాబాదు) సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ కె. సుబ్బారావు, ఎగ్జిక్యుటివ్ ఇంజనీరు శ్రీరామప్రసాద్ నిన్నను ఇక్కడకు వచ్చారు. ఈ నెలఖరులోగా నీటిని ఇవ్వడానికి కాను ప్రయత్నిస్తున్నట్లు సూపరింటెండింగ్ ఇంజనీరు చెప్పారు.

ఈ ఏడాదికూడా ఇక్కడ వర్షాలు లేనందున, ఇక్కడ పరిస్థితులు మరింత విషమించాయి. పురపాలక సంఘం హెచ్చు ఖర్చుతో టాంకర్ల ద్వారా నీటిసప్లయి ఏర్పాటుచేసినా అవి చాలడంలేదు.

జిల్లాకలక్టరు శ్రీ జి. వి. ఎస్. మణి పట్టణానికి వచ్చి పరిస్థితులను పర్యాలోకనచేసినపిమ్మట గుండ్లకమ్మనుంచి నీటిని సరాసరి పంపుచేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఇలాస్థానికంగా వున్న చెరువులను నింపినప్పుడు పరిస్థితి మెరుగుపడగలదని భావిస్తున్నారు. ఇలాంటి ఏర్పాటు జరగాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

రోజుకు 2 లక్షల గ్యాలనులు: ఇరవైరోజుల్లో ఏర్పాటు

గుంటూరు, ఆగస్టు 23: జిల్లాకలక్టరు శ్రీ మణి నేడిచ్చిన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఒంగోలు పట్టణంలోని 40,000 మందికి నీటి ఎద్దడి తప్పించడానికిగాను గుండ్లకమ్మలోని నీటిని రోజుకు రెండులక్షల గ్యాలనుల చొప్పున సరాసరి సప్లయి చేయగలరని, 20 రోజుల్లో ఈ ఏర్పాటుజరగగలదని చెల్లడించారు. ఇంజనీర్లతో కలిసి నిన్నటే దీనికి తుదిపథకం సిద్ధంచేశారు. ప్రస్తుతం ట్యాంకర్లలో రోజుకు 5000 గ్యాలనుల చొప్పున నీటి సప్లయి చేస్తున్నారు. కాని పట్టణం అవసరాలకు ఇది చాలడంలేదు.

ఇప్పుడు తలపెట్టిన పథకం ప్రకారం గుండ్లకమ్మనీటిని పట్టణంలోని రంగారావు చెరువుకు పంపులద్వారా సప్లయి చేస్తారు. ఇందుకు అయిల్ ఇంజనును పురపాలకసంఘం తక్షణమే సమకూరుస్తుంది. ఈ నీటిలో క్లోరీన్ కలుపుతారు. ఈ నీటిని కాచితాగాలని ప్రజలలో ప్రబోధం చేస్తారు. రెండు మూడు నెలలో నాలుగు వజపోత బావుల త్రవ్వకం పూర్తిచేసి, రాబలసిన యంత్రాలు లభ్యమైనప్పుడు పరిశుభ్రమైన నీటిని పట్టణానికి సప్లయి చేస్తారు.

అందుబాటులో వున్న సిబ్బందిని, పరికరాలను ఒంగోలుకు పంపాలని సూపరింటెండింగ్ ఇంజనీరుకు ఆదేశాలు వెళ్లాయి. కొత్త ఏర్పాట్ల ప్రకారం 20 రోజులలో గుండ్లకమ్మనీటిని సప్లయి చేయదలుస్తున్నారు. ఇలా నీరు తీసే గుండ్లకమ్మ నదిప్రాంతంలో, పశువులు వగైరాలను దిగనివ్వకుండా పోలీసు కాపలా ఏర్పాట్లు జరగగలవని కూడా జిల్లా కలక్టరు చెప్పారు. (స్వ. వి.)

సమితి సమావేశంలో ఐక్ పాల్గొనేసూచన

న్యూయార్క్, ఆగస్టు 24: ఐకరాజ్యసమితి సర్వప్రతినిధిసభలో పాల్గొనే విషయమై అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఆలోచిస్తున్నారు.

సమితిలోని అమెరికా ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్ పై విషయాన్ని ఇక్కడ వెల్లడించారు.

లేఖలు

సబ్సిడీలు, జీతాలు రాని గ్రామ వైద్యశాలలు

ఆర్యా, పే కమీషన్ రిపోర్టు ప్రకారం ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ వారు 6 జనవరి 1960 పంపిన జి. వో లోకల్ బోర్డులలో నియమితులైన "రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు" (గ్రామ వైద్యులు) అందరికి సమానంగా నెల 1 కి రూ 90- సబ్సిడీని 1959 అక్టోబరు నుంచి ఇవ్వ నిశ్చయించియున్నారు. ఆ జి. ఓ ప్రకారము ఇండియన్ మెడిసిన్ డిపార్టుమెంట్ స్పెషల్ ఆఫీసరు వారు బిల్లు చేయుటకు ఆర్డర్లు జారీ చేశారు. మెడికల్ ప్రాక్టీషనర్లు అంతా అత్యంత ఆతృతతో బిల్లులు పంపించారు. కాని ఇంతలో తిరిగి ఈ ఆఫీసరుగారు ఆ జి. ఓ లో సబ్సిడైజ్డ్ డిస్పెన్సరీలలో పనిచేయు రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లకు నెల 1 కి రూ. 90/- సబ్సిడీ ఇవ్వమని విశదముగా లేదని తిరిగి గవర్నమెంట్ వారు ఆర్డరు ఇచ్చువరకు కొత్త జి. ఓ ప్రకారము సబ్సిడీ ఇచ్చుటకు వీలులేదని ఆరు నెలలక్రిందట తెలియజేసినారు. కాని ఇంతవరకు తిరిగి ఏ విధమైన ఆర్డర్లు పంపలేదు:

కొన్ని జిల్లా పరిషత్, పంచాయతీ సమితులవారు కాన్ సబ్సిడైజ్డ్ డిస్పెన్సరీల రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లకు యీ కొత్త జి. ఓ ప్రకారం నెలకు రూ 90- ఇస్తూ వున్నారు. లోగడ లోకల్ బోర్డులచే నియమితులైన రూరల్ డిస్పెన్సరీల మెడికల్ ప్రాక్టీషనర్లందరికి సబ్సిడీని సమానంగా ఇస్తున్నారు. గవర్నమెంట్ వారిచ్చిన కొత్త జి. ఓ లో నెలకు రూ 65 లేక, 75 తీసుకొనే రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లందరికి సమానంగా నెలకు రూ 90- ఇవ్వమని వ్రాసినారు (అందు సబ్ సిడైజ్డ్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లకు ఇవ్వవద్దని కాన్ సబ్ సిడైజ్డ్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లకు మాత్రమే ఇవ్వమని వ్రాసిలేదు.) కాని ఇండియన్ మెడిసిన్ స్పెషల్ ఆఫీసరువారికి పొందటయీ విషయములో ఎందుకు అనుమానం కలుగలేదో తరువాత ఎందుకు అనుమానం కల్గినదో అర్థంఅవుటలేదు. కాబట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు ఇండియన్ మెడిసిన్ స్పెషల్ ఆఫీసరువారి అనుమానం వెంటనే తీర్చి అందరికీ సమానముగా క్రొత్త జి.ఓ ప్రకారము సబ్సిడీ యిప్పించ వలసిందిగా కోరుచున్నాను.

అవ్వారి దత్తాత్రేయ శర్మ,
(కెల్లం కోండ.)

* * *

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అవస్థ

ఆర్యా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే స్టాఫుకు గత మూడు మాసములనుంచి జీతములు లేవు. మరి ఆరోగ్యశాఖకు, వైద్యశాఖకు కరువు రాలేదేమో? యీ ప్రాంతం డి.డి.(బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు) గారికి డి. హెచ్. ఓ అంటారు. వారికి అడిగితే డి. ఎం. ఎస్ అంటారు. వీళ్లకు తాటికే లులే కొలువులంటే ఏమైనా బాధలుపడుతున్నారా అనైనా వారికి చింతలేదేమో! అవునుమరి, వారు సుఖంగా జరుపుకున్నపుడు యితరులతో పనేవిటి? పోనీ ఈ ఆరోగ్యకేంద్రాలయేవైనా బట్టలమిల్లులాంటివా? కేవలం వేరుశెనగ మిల్లులాంటివా? ఇది ప్రభుత్వానికి సంబంధించినవికావా? అడిగితే కెరెంచినవారు—అవునా పోనీ వారు ఎవరినడగాలి? కష్టం నందుకు సొమ్ము వారిచేత కట్టించి ప్రభుత్వం పనుకంజపోతోందా? వారిపరిస్థితులు తెలియక యిలా పోయిందా?—ఏది ఎలావున్నా ప్రభుత్వాధికారులు మాదుస్థితి గమనించి త్వర లో జీతభత్యాలు యిస్తారనే ఆశతో వారున్నారనైనా తలుస్తే, మేలుపడే వారవుతారు.

—ఒక బాధితుడు.

* * *

నాలుగు నెలలుగా రాని జీతాలు

ఆర్యా, ఇక్కడి చిన్న చిన్న పూర్లలో, అనగా దేవ్లనూరు, అంబ ఆత్మకూరు, మద్దూరు, పుల్లయాయూరు మొదలైన ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పనిచేసే ఉద్యోగులకు నాలుగు మాసములనుంచి జీతములు లేవు. ఆయా ఉద్యోగులలో కొందరు ఉద్యోగాలు భద్రమంగా వున్నారు. ఆయా ఉద్యోగులవారి దురదృష్టాన్ని గురించి, వారికార్లకు తెలియజెప్పాలని ప్రయత్నం జరుపుతున్నారు.

—శ్రీ రాములు మూర్తి
(నల్గొండ.)

* * *

రవ ఫారం తెనుగు పాఠ్యగ్రంథము

ఆర్యా, తెనుగున సామాన్య పాఠ్యభాగముపకును ప్రత్యేకపాఠ్యభాగమునగల లేదా పాఠ్యభాగ సంకలనములకే తెలియనట్లున్నది. విద్యకరమైన సామాన్య పాఠ్యభాగమైన "కరకరము"న "విద్యాపరీక్షణము"—ప్రత్యేక పాఠ్యభాగమైన "కావ్యమాల"యందు "ప్రహ్లాదుని విద్య"యను భాగములు చేర్చి లింపుడు. ఈ రెండును భాగవతమునుండి గైకొనబడినవి. పద్యాకరము నందు పద్యములు యథాతథంగా గ్రహింపబడినవి. కావ్యమాలలో కొలబొంతగా దయారైనవి. ప్రత్యేక భాగమునకంటె సామాన్య భాగమునకు పద్యము లెక్కువగనున్నవి. ఇట్లు ప్రత్యేకత నెట్లు గుర్తింపగలరో? పడదు. మొదటిభాగమున ప్రత్యేక "మందారమకరంద" అను పుస్తకమును బుధోపాధ్యాయులతో చెప్పించుట కావ్యమాలలో నీ పద్య భాగ దండ్రితో చెప్పనట్లున్నది. ఏకారణం బరెండు భాగములజరుపు విధానం నిరీక్షింపబడవలెనో ప్రభుత్వమే కవిజీవితములలో కొన్ని గడసజిల్లా నొంటిమిట్ట నివాసి మరో భాగము నేకశిలాపురి యనియు వ్రాయబడియున్నవి. వీటిలో విద్యార్థులు దోషభాగము న్యాయపరీక్షకు త్రప్పక వ్రాయవలయునా? కడపజిల్లా సార్వజనీన పరీక్షాసంఘమువారు యించిన సిలబసును దిలకించుట గ్రంథములో మరికొన్ని మలుండ - వాటిని పద్యరీతి నిర్మయింపనేల కొన్ని కారణము మృగ్యము. సిలబస్ యించుటలో జాపిన ఆలస్యం విద్యార్థులపై నెంత పనిచేయ పవలదా? రెండుభాగములు గ్రంథములలోని కొన్ని పద్యములు దుర్గులపై దిద్దడమున పెట్టి కావ్యమాలలో నీ పద్య భాగ దండ్రితో చెప్పనట్లున్నది. ఏకారణం బరెండు భాగములజరుపు వి

ఆఫ్రికానుంచి భారతీయుల వలసవార్తలు నిజంకాదు

లోక్‌సభలో ప్రధానమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 24: కాంగో సంఘటనలను పురస్కరించుకొని చాలామంది ఆసియావారు, భారతీయులు ఆఫ్రికా నుంచి వలసపోతున్నారన్న వార్తలను ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ రాజ్యసభలో నేడు ఖండించాడు.

'ఆఫ్రికాలో ప్రజ్వరిల్లుతున్న కల్లోల పరిస్థితి మూలంగా ఎలాంటి పరిణామాలు సంభవించేది ఎవరికీ తెలియనప్పటికీ, ఆ భయంవల్ల చాలామంది భారతీయులు ఆఫ్రికానుంచి వెళ్లిపోయారని గానీ, లేక పోగోరుతున్నారనిగానీ చెప్పటం కేవలం అతిశయోక్తి" అని ప్రధాని అన్నారు.

ఆసియా దేశాలవారు పెద్దపెట్టున ఉగాండానుంచి భారతదేశానికి తరలి వస్తున్నందువల్ల, భారతదేశం వచ్చే ఓడల్లో ప్రయాణాలకు నౌకాసంస్థలు చోటు నిరాకరిస్తున్న సంగతి నిజమేనా అని శ్రీమతి సావిత్రీనిగామ్ ప్రశ్నించగా విదేశీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ కాదని సమాధానం చెప్పారు.

పైగా దీనికి విరుద్ధంగా 'స్టేట్ ఆఫ్ బాంబే' అనే నౌక, 901 మందికి అవకాశం ఉండగా 178 మంది ప్రయాణీకులతో మాత్రమే బొంబాయికి బయలుదేరినట్లు మొంబాసాలోని ఈస్టర్న్ షిప్పింగ్ కార్పొరేషన్ మేనేజర్ తెలియబరచారని శ్రీమతి మీనన్ తెలిపారు. ఆ తరువాత బయలుదేరిన నౌకలుగూడా చాలాతరకు ఖాళీగానే వచ్చాయన్నారు.

పనిరోజుల హెచ్చింపు

హైకోర్టుల వైముఖ్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 23: సంవత్సరానికి పనిచేసే దినాలను 210 వరకు పెంచటానికి కలకత్తా మైసూరు హైకోర్టులు సమ్మతించలేదని, దీనిని అధ్యయనం ఉత్తర్వు ద్వారా మాత్రమే సాధించవచ్చునని శ్రీ రామ్ సహాయ్ ప్రశ్నకు జవాబుగా దేశీయాంగ మంత్రి పండిట్ పంత్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

హైదరాబాద్, ఆగస్టు 23: డిప్యూటీ డెవలప్‌మెంటు కమిషనర్ శ్రీ జి. డి. ఖురేషీ గతవారం నల్గొండ జిల్లాలోని సమితుల కార్యక్రమాలను అజమాయిషీ చేశారు.

పోలీస్ కాల్పులో ఒకనిమృతి

కలకత్తా, ఆగస్టు 24: జల్‌పైగురి జిల్లాలోని ఎథేల్ బారి తేయాకు తోటల్లో నిన్న పోలీసులు కాల్పులు జరిపినప్పుడు ఒక వ్యక్తి మరణించాడని ఇక్కడి పోలీసు కార్యాలయానికి అందిన వార్తలనుబట్టి తెలియవచ్చింది.

తేయాకు పనివారు ఎస్టేట్ మేనేజరుపై దాడి చేయుచున్నారన్న అభియోగాన్ని గురించి దర్యాప్తు జరుపటానికి ఇద్దరు పోలీసు అధికారులు కొందరు సాయుధ పోలీసులు అక్కడికి వెళ్ళగా, కార్మికులు పోలీసు బృందాన్ని ఎదుర్కొని వారివద్దనుంచి రెండు తుపాకులను ఎత్తుకొని పోయినట్లు, దీనిపై పోలీసులు కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ తృతీయ ప్రణాళికకు తుదిరూపం

సెప్టెంబర్ 17 నుంచి ఢిల్లీలో చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 24: ఆంధ్రప్రదేశ్ తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రమాణము, స్వరూపమునకు సంబంధించిన కేంద్రప్రభుత్వ ప్రతినిధులు, ప్రణాళికాసంఘంయొక్క తుదిచర్చలు న్యూఢిల్లీలో సెప్టెంబరు 17 నుండి 20 వరకు జరుగగలవని ప్రణాళికలు సమాచారశాఖమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో చెప్పారు.

ఈ చర్చలలో 25 మంది ఉద్యోగుల బృందమేగాక ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రణాళికలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ యం. పి. పాయి, ప్రణాళికాశాఖ కార్యదర్శి శ్రీ సి. నరసింహం పాల్గొంటారు.

శ్రీ రంగారెడ్డి ఇంకా ఇల్లాచెప్పారు "ఈచర్చలకు రు 850 కోట్ల పరిమితి ప్రణాళికయే ప్రాతిపదికగా వుంటుంది. తృతీయప్రణాళికా కాలంలో రాష్ట్రప్రభుత్వము ఇందులో రు 115 నుండి 120 కోట్లవరకు స్వయంగా ఆర్జించుకోగలమని అనుకుంటోంది. కేంద్రం వాటా రాష్ట్రము సంపాదించుకొనే మొత్తానికి రెట్టింపు వుంటుంది. అందువలన ప్రణాళిక ప్రమాణం రు 850కోట్ల వరకు వుండవచ్చును. సెప్టెంబరు 18 నుండి 19 వరకు ఉద్యోగుల స్థాయిలో చర్చలు జరుగుతాయి. ఆఖరిరోజు 20 వ తేదీన ప్రణాళికా సంఘము, మంత్రులు సమాలోచనలు జరుపుతారు.

సెప్టెంబరు 12నుండి 14 వరకు జరిగే జాతీయాభివృద్ధి మండలి సమావేశానికి సుఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి, ప్రణాళికల మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రణాళికాశాఖ కార్యదర్శి హాజరవుతారు. ఈ సమావేశంలో వివిధ [illegible] ప్రణాళికలు గూర్చి స్థూలముగా [illegible] జరుగుతుంది.

టిక్-20

చక టాటా-ఫైసన్ ఉత్పత్తి

నల్లులను చంపును

Vaiy

గడుగీ రక్షణకన్

నల్గొండ జిల్లాకు పారిశ్రామిక నగరం

సూర్యాపేటలో ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23: లఘుపరిశ్రమల అభివృద్ధి కార్యక్రమముక్రింద నల్గొండ జిల్లాకు పారిశ్రామికనగరం మంజూరైనట్లు పరిశ్రమల అసిస్టెంటు డైరెక్టరు శ్రీ దేవరాం ప్రసాద్ తెలిపారు. స్వయం సహాయంతో ఈ పారిశ్రామికనగర నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. స్థానికులనుండి మంచి ప్రోత్సాహం లభిస్తున్నందున దీనిని సూర్యాపేటలో ఏర్పాటు చేయనున్నారని చెప్పారు.

ఈ నగరానికు ఆయ్యేఖర్చును పరిశ్రమల శాఖ కేటాయించదలచినవారు, ప్రభుత్వము ఇచ్చే ఋణంలో భరిస్తారు. స్థలము ఖర్చును పారిశ్రామిక వేత్తలు [illegible] మొత్తము ఆ స్థిరాస్తులవరకు ప్రభుత్వము, ఆర్థిక సహాయం అందుకుంటే లభిస్తుంది. కిరాయి కొనుగోలుచేసిన జాతీయ లఘుపరిశ్రమల కార్పొరేషన్ యంత్రాలను సరఫరా చేస్తుంది. ఈ పారిశ్రామిక నగరం అర్థికపరంగా పట్టుబాటుగా వుండేనిమిత్తము [illegible] పథ్యులకు 25 రకాల పరిశ్రమలకు అవకాశము. ఇస్తారు. వ్యవసాయ పరికరాలు, తీగలు, బెల్టులు, [illegible] మొదలైనవి ఈ నగరంలో [illegible] ఏర్పాటుచేయదలచారు.

రాజకీయాలను వదిలలేదు

జయప్రకాశ్ వివరణ

హైదరాబాద్, ఆగస్టు 24: "పార్టీ [illegible] మాత్రమే వదిలిపెట్టాను. [illegible] వదలలేదు" అని శ్రీ జయప్రకాశ్ నారాయణ ఇక్కడ నేడొక [illegible] చెప్పారు.

[illegible] పోలిస్తూ పోలిస్తే నేను నిలబడుతున్నాను. [illegible] గతంలో గల మార్గాల [illegible] నా అభిప్రాయాలు [illegible] అనుభవంమీద [illegible] వచ్చింది."

[illegible] పార్టీకి గాని అధికారం [illegible] అధికారం ప్రజలకే సంక్రమించాలని, సోషలిజం [illegible] ప్రజాసోషలిస్టుపార్టీవారి రాజకీయాలని నాకు అభిప్రాయం [illegible] ప్రకటనా అది తప్పని [illegible]

[illegible] అనుభవాలు మన కళ్ల [illegible] నిజంగా మన అదృష్ట [illegible] జాతిని మోసిఅయినా [illegible] పొందలేకపోతే పార్టీ తేలిపోతుంది" అని వివరించారు.

[illegible] నగరాల [illegible] రేషన్ల లీనం

[illegible] ప్రకాష్ విమర్శ

[illegible] హైదరాబాద్, ఆగస్టు 28: ఉంటగృహనిర్మాణం ముందడుగు కాదని వెనుకబడిన సర్వోదయ నాయకుడు శ్రీ [illegible] అన్నారు. ప్రజల [illegible] పోషణకు ఇది ఎన్నడూ [illegible] కాదని సూచించారు. [illegible] ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్ ఇలా అన్నారు:

[illegible] ప్రజల అభిమతానికి [illegible] ఈ విలీనం జరిగిందని నాకు [illegible] శాసనసభ్య బృందం ప్రజలే [illegible] చేసుకొనే అవకాశం [illegible] కల్పించాలి. స్విట్జర్లాండులో [illegible] విషయాలన్నీ రెఫరెండం [illegible] జరుగుతాయి. భారతదేశంవంటి [illegible] ఇది చాలా ఖర్చుతో [illegible] అని వాదించవచ్చు. కాని [illegible] విషయంలో అమలు చేయ [illegible] పెద్ద ఖర్చు ఏమవుతుంది? [illegible] ప్రజలు అన్ని విషయాలపై [illegible] చేసేందుకు వీలు కల్పించే [illegible] ఇకనయినా ఆలోచించాలి."

వ్యాధిగ్రస్తులైన [illegible]గులకు సహాయం

[illegible], ఆగస్టు 28: తుయ, పట్టు, [illegible] మైన వ్యాధులు కలవ [illegible] ఏకీకరణ చేయబడిన ఉద్యోగ [illegible] ఉండాలని ఉద్యోగుల [illegible] నిర్వహణ సంస్థ పాలక [illegible] నిర్ణయించింది. ప్రస్తుతం [illegible] కలిగిన మాత్రమే ఈ ఆర్థిక [illegible] తున్నది.

[illegible] యం వల్ల ఈ దీర్ఘకాల [illegible] సాధారణ ఋణగ్రహీతలకు [illegible] కోలుకుకు ఆర్థిక సహకారం [illegible] అందగలదు.

వెనుకబడ్డజాతుల సంక్షేమ కృషి: రాజ్యసభలో విమర్శ

పథకాల అమలుకు ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధచూపిస్తుందనిమంత్రిశ్రీమతిఅల్వాహామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 26: వెనుకబడిన కులాలు, జాతులసముద్ధరణకై విశేషించిన పథకాలపై నేడు రాజ్యసభలో అన్ని పక్షాలకు చెందినసభ్యులు తమ అసంతృప్తిని వెల్లడించారు. వెనుకబడిన కులాలు, జాతుల కమిషనర్ సమర్పించిన నివేదికపై మొత్తం మూడున్నర గంటలసేపు చర్చ జరిగింది.

దేశీయ వ్యవహారాలశాఖకు చెందిన మంత్రి శ్రీ బి. ఎన్. దతార్, ఉపమంత్రి శ్రీమతి వయోలెట్ ఆల్వా సభ్యులకు హామీనిస్తూ, వివిధ పథకాలను అమలుతో పెట్టే కార్యక్రమం బలాన్ని పుంజుకుంటున్నదని, ఈసంవత్సరాంతంలోగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలపథకాలపైఖర్చు పెట్టగలవాటాలు నూటికి 90 పాళ్ళు వినియోగమౌతాయని, ఈ సందర్భంలో రెండవ ప్రణాళికా లక్ష్యాలు చాలా వరకు విజయవంతం కాగలవని విశ్వసిస్తున్నామని చెప్పారు.

హరిజనుల, వెనుకబడిన జాతుల పరిస్థితులను మెరుగుచేయటానికి ప్రభుత్వం తీగిన సిబ్బందిని వెయ్యటానికి యోచిస్తున్నదని శ్రీ సుబిఆల్వా అభయమిచ్చారు.

నేటిదర్పలో ఇంకా ఎక్కువ విద్యాసౌకర్యాలను కలిగించాలని, ఉద్యోగాలలో కొన్నిటిని ప్రత్యేకంగా కేటాయించాలని, ఈజాతుల ఉద్ధరణకు పూనిక వహించి, పథకాలను అమలు పరిచేటందుకు అధికారాలతో ఒక సంస్థాన్ని (బోర్డు) నియమించాలని చాలామంది సభ్యులు సూచించారు. తమ తమ రాష్ట్రాలలో ఈ జాతుల అభివృద్ధిని సాధించలేక పోయినందుకు సభ్యులు విమర్శించారు.

"అంటరాని తనాన్ని" రద్దుచేసినా ఇంకా గ్రామీణ ప్రాంతాలలో ఈ ఆచారం మాసిపోలేదని, పార్లమెంటు సభ్యులైన కార్యకర్తలద్వారా దీని రద్దు ప్రచారం పటిష్టం కాగలదని కొందరు సభ్యులు సలహాలు నిచ్చారు.

శ్రీమతి వయోలెట్ ల్వా మాట్లాడుతూ, "కేవలం ధనం, శాసనాలద్వారా మన లక్ష్యాలను చేరుకోలేము. కొంత వ్యక్తిగతంగా- సంఘంలోని అంటరాని తనం అనే పుళ్ళను కడిగివేసేందుకు ప్రజల అంతరాత్మలను మేల్కొల్పాలి" అన్నారు. తమ పాటాలను రాష్ట్రప్రభుత్వాలు మంజూరు చేయటంలో ఆలస్యం జరుగకుండా శాసనసభ్యులు, కార్యకర్తలు జాగరూకతతో వహించగలరని విశ్వసిస్తున్నామన్నారు.

జాగ్రత్తలన్నీ స్వీకరించిన మారిజనుల సంగతి ప్రస్తావిస్తూ, వారిలో పేదవారికి, మిగిలిన వెనుకబడిన తరగతుల వారికిచ్చే అన్ని పాఠశాలలు కలుగజేస్తామని, కానీ వారికి ప్రత్యేక పీట్లవీర్పాటు మాత్రం ఉండబోదని శ్రీమతి ఆల్వా స్పష్టంచేసారు. ఏమంటే 'వెనుకబడిన వారి అర్హతలు నిర్ణయించబడలేదు' అని శ్రీమతి ఆల్వా అన్నారు.

పశ్చిమ గోదావరిలో ప్రభుత్వ వర్గబలం

అల్లూరి బాపినీడుకు మంత్రిత్వ సమాధానం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 28: పశ్చిమ గోదావరి జిల్లా ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులలో ఎక్కువమంది ఐక్య సంఘటనను బలపరుస్తున్నారంటూ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ విజయ సరసింహరాజు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు కలిసి చేసిన ప్రకటనను ఖండిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శులు శ్రీమంతెన వెంకట్రాజు, శ్రీ పెమ్మరాజు వెంకట్రావు కలిసి నేడొక ప్రకటన చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు సభ్యులలో దాదాపు 12 మంది ముఖ్యమంత్రిని, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని బలపరుస్తామని వ్రాసి ఇచ్చారని, వారి ప్రకటన తమవద్ద వున్నదని వీరు తెలియజేశారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్ కూడా భారత్‌లో కలిసితీరుతుంది

రక్షణమంత్రి ఆశాభావం: అంగీకరించిన భూమైనా వదిలేదిలేదని స్పష్టీకరణ

జయపూరు, ఆగస్టు 24: రాజ్యకూటాలతో చేరకుండావుంటే భారతదేశపు విధానాన్ని రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ గట్టిగా సమర్థించారు.

గత రాత్రి ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీ మీనన్ ఇంకా ఇలా అన్నారు:

"ఈ దేశానికి సైనికపాత్ర లేదులేవు. ఉండవు. మనకన్నిచోట్లా మిత్రులున్నారు. ఈ దేశంలో ఎవరూ కూడా ఒక్క అంగుళం భూమి అయినా ఇతరులకివ్వరు. ఏ దేశం ఉనికిని గుర్తించమని భారతదేశం ఎండ్ తరబడి వాదిస్తూ వచ్చిందో, ఏ దేశంతో అయితే సహజీవనం గురించిన వప్పందంపై సంతకం చేసిందో, ఆ దేశమే, ఆ సైన్యమే, నేడు భారత సరిహద్దులను అతిక్రమించింది. ఇక ఇట్టి చర్యలు జరిపిస్తుండా వుండేందుకే తగు విధంగా సైన్యాలను మన ఉత్తర సరిహద్దులలో నియమించాం. అయితే వారు ఆక్రమించిన భూభాగం నుంచి వారి నెందుకు తరిమివేయకూడదని ప్రశ్నించవచ్చు. ఇది ప్రభుత్వానికి వదలండి."

"కాశ్మీరు భారతదేశంలో మద్రాసు, రాజస్థాన్, వలెనే అంతర్భాగం. దేశంలో ఏ మూల ఏ భాగానికి గాయం తగిలినా, అది దేశాని కంతకూ తగిలినట్లే. త్వరలోనే కాశ్మీరు యాత్రకు తిరిగి భారత అంతర్భాగం కాగలదని ఆశిస్తున్నాను. (సభికుల హర్షధ్వానాలు) పాకిస్తాన్ అభివృద్ధి కెందాలనే భారతదేశం కోరిక. వారి అభివృద్ధి మన అభివృద్ధికి తోడ్పడుతుంది. భారత దేశంలో ఏ రాజకీయ పక్షాలూ దాడా విభజనను తిరగ దోడాలని కోరటంలేదు. అయితే భారత భూభాగంలో ఏ కాస్తమక్కా కూడా పాకిస్తాన్‌కు వదలబోయేది లేదు."

"ప్రణాళికా బద్ధమయిన పురోగతి మన దేశానికి చాలా అవసరం. మొదట చూసుకోవాల్సింది అధిక ఆహారోత్పత్తి. ఇది కొంతవరకు సాధించాం. అయినా ఇంకా దిగుమతులు తప్పటం లేదు. ఛాంబల్ ప్రాజెక్టు పూర్తి గావటంతో రాజస్థాన్‌లో 7½ లక్షలఎకరాలు సాగవుతుంది. భాక్రా ప్రాజెక్టు నుంచి 7½ లక్షలు సాగులోకి వస్తుంది. ప్రపంచంలో అన్నింటికంటె పెద్దదయిన రాజస్థాన్ కాల్వనుంచి నీరు వదలటం ప్రారంభమయితే 50 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది."

ఒరిస్సా వరదప్రాంతాలకు ధాన్యాల సరఫరాలో చిక్కులు

బాలసూర్ జిల్లాలో ఇంకా 200 చ॥మైళ్ల ప్రాంతం జలమయం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

భువనేశ్వర్, ఆగస్టు 24: వరద బాధితులకు పంపిణీ చేయటానికి రాష్ట్రంలో తగినంత ధాన్యం నిలవ ఉన్నదనీ అయితే వరదదెబ్బతిన్న లోతట్టు గ్రామాలకు వాటిని సరఫరా చేయటం గడ్డు సమస్యగా పరిగణించిందనీ ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ చెప్పారు.

ఒరిస్సా అవసరనిధి క్రింద కేటాయించిన రు 35 లక్షలను రు 65 లక్షలకు హెచ్చిస్తూ రాష్ట్ర గవర్నర్ శ్రీ వై. యన్. సుక్తాంకర్ ఒక ఆర్డినెన్స్ జారీ చేశారు.

ముఖ్యమంత్రి డాక్టర్ మెహతాబ్, జలమయమైపోయిన బాలసూర్ జిల్లాలో నాలుగురోజుల పర్యటనకు బయలుదేరే ముందు బొంబాయి, అహమ్మదాబాద్ మిల్లు యజమానులకు ఒక విజ్ఞప్తిచేస్తూ, వరద బాధితులకు వస్త్ర దానం చేయవలసినదిగా కోరారు.

ఆరోగ్య, పశువైద్య శాఖల సిబ్బందికి ఇప్పుడు ఊపిరి సలుపకుండా పని తగిలిందన్నారు.

కటక్ జిల్లా జాజ్‌పూర్ ప్రాంతంలో మరో ముగ్గురు వరదల్లో మరణించినట్లు తెలియవచ్చిందని ఆయన చెప్పారు. ఈ వరదల్లో మొత్తం 28 మంది మరణించారని నిన్న ఒక ప్రకటన జరిగింది. బాలసూర్ జిల్లాలో చాంద్‌బలి చుట్టుపట్ల 200 చదరపుమైళ్ళ మేర ఇంకా జలమయంగానే ఉన్నదన్నారు.

బసుదేవ్‌పూర్ ప్రాంతంలో వరి పొలాలు వారం రోజులుగా నీటిలో మునిగి ఉన్నందువల్ల మునిగిపో గలవని భయపడుతున్నారు.

సప్లయిలశాఖ మంత్రి శ్రీ నీలమణి కౌర్ రాయ్ బాలసూర్ జిల్లాలో సహాయ కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

రాష్ట్రపతి సానుభూతి

ఒరిస్సాలో వరదలమూలంగా విపరీత నష్టం సంభవించిందన్న వార్తలపట్ల తీవ్ర సంతాపం తెలుపుతూ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ గవర్నర్‌కు ఒక సందేశం పంపించారు. వరద బాధితులకు తమ హృదయపూర్వకమైన సానుభూతిని అందజేయగలసినదిగా కోరారు.

పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 24: తమ రాష్ట్రంలో వరదదెబ్బకు గురి అయిన గ్రామాలవారికి సహాయం గా తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా పార్లమెంటులోని ఒరిస్సా సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రక్షకబలాల సిబ్బందిని సామగ్రిని అక్కడికి తరలించవలసినదిగా వారు విజ్ఞప్తిచేశారు.

విజయవాడ నీటికొరత వేసవిలోగా పరిష్కారం

శ్రీ సింగ్ హామీ: మలేరియా నివారణకు పరిపాలకాధికారుల చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 24: విజయవాడలో నీటిసప్లయి సమస్య వచ్చే ఏడాది వేసవి ప్రారంభమయ్యేలోగానే పరిష్కారం కాగలదని మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ అజిత్ సింగ్ తెలియజేశారు.

(ప్రజారోగ్యశాఖవారు నీరందించేస్తున్న రెండు ట్యూబు బావులు [illegible] దాపు పూర్తికావచ్చాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో మరికొన్ని బావులను తీయ్యగలరు.

రవిస్ కాల్వగట్లమీద లభ్యమైన పూటనీటిని గురించి ప్రశ్నించగా, ఇందుకు సంబంధించిన పరిశోధనలు కొనసాగుతూ పురోగమిస్తున్నవని, ఇవి త్రాగడానికి ఉపయోగించవప్పుడు ఇతర త్రాగునీరు లభ్యమవుతుందని వివరించారు.

మలేరియా నివారణ జాతీయ పథకం కింద మలేరియా నివారణ కార్యక్రమం విజయవాడలో ప్రారంభం కానున్నదని స్పెషల్ ఆఫీసరు శ్రీ అజిత్ సింగ్ తెలియజేశారు. పూర్వపు ప్రయోగాలు విఫలమైనందున మలేరియా నివారణకు ఇప్పుడు కొత్త మందులు వినియోగిస్తారట.

పోలీసు పురపాలక సంఘంవారు కూడా మలేరియా నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నారు. మురుగు కాల్వలు శుభ్రపరచడం వగైరాలకు గట్టి అజ్ఞాయితీ ఏర్పాట్లు జరిగినట్టు ఆరోగ్య శాఖాధికారి చెప్పారు.

పట్టణంలో కలరా తగిలినట్టు ధృవపడిన కేసులులేవని, కాగా అరు కేసులను పరీక్షకు పంపగా అయిదుగురికి ఉదరకోశవ్యాధి కలదేకాని కలరాలేదని తెలియవచ్చిందని కూడా స్పెషల్ ఆఫీసరు వివరించారు. మిగిలిన కేసు వివరాలకోసం ఎదురు చూస్తున్నామన్నారు.

Radios that will Steal any woman's heart



మాడల్ 5663, 7 వాల్వు. 6 బాండు. రెగ్యులరీ సూపర్ హెట్. 10½" ఆంటాకారం. అధిక విస్తృతం. పరపైన మాగ్నెట్ సమానా లౌడ్‌స్పీకరు. ఇండియాఅంతట వెల రు. 495 నికరం (బ్యాటరీ లేకుండా)

మాడల్ 168 ఏ. సి. మెయినులకు

మాడల్ 5268 ఏ. సి. లేక డి. సి. మెయినులకు 6 వాల్వు. 7 బేండ్ బ్యాండు రిసీవరు, అతిసవీనము అంతా గాజులో తయారైన కక్షిగల చిన్న వాల్వులు, అతి అందమైన సవీనమైన, కాబినెట్‌లో బిగింపబడినది ఇండియా అంతటా వెల రు. 495 నికరం.

Member of the Radio Manufacturers' Association of India.

"His Master's Voice"

OVER 50 YEARS' 'SOUND' EXPERIENCE IN INDIA

KALPANA

మీ బిడ్డ యీవిధంగా వుంటే మేనర్స్ గ్రైప్ మిక్చర్ యిచ్చి

దానికి బదులుగా వచ్చే చిరునవ్వుచూచి ఆనందించండి

శ్రేష్ఠతకు ఈ చిహ్నమే మీరి కొనండి

ఇది మేనర్స్ వారిచే తయారు చేయబడినది

తల్లి తండ్రులకు మాదన

మేనర్స్ గ్రైప్ మిక్చర్ జాతరదేశపు పిల్లల తక్కువమరణ పరిపడు వర్షతిలో తయారు చేయబడినది. ఇట్టు తయారు కాబడిన మేనర్స్ గ్రైప్ మిక్చర్ ప్రత్యేకప్రైజ్ రంగు తగిలిస్తుంటుంది.

GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

తళ తళ మెరిసే పై మెరుగులకు...

కార్బొరండమ్ యూనివర్సల్ గరుకు కాగితములు శ్రేష్ఠమైనవి

అత్యధికమైన ఖచ్చితానికి మొదటిరకపు తళతళ మెరిసే పై మెరుగులకు భారీ పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు కూడా కార్బొరండమ్ యూనివర్సల్ వారి శ్రేష్ఠమగు గరుకు కాగితములనే (అబ్రేజివ్స్) ఉపయోగిస్తున్నారు. ఇవి అతి త్వరలో శ్రేష్ఠమైన సరకుల తయారీకేగాక చౌకగా తయారు చేయుటకు కూడా ఉపకరిస్తాయి.

గరుకు కాగితములు (అబ్రేజివ్స్): ఫ్లింట్ (ఇసుక), గార్నెట్, ఎమరీ, 'అలాస్టెట్', సిలికాన్ కార్బైడ్, రోల్స్, బెల్టులు, డిస్కులు, మరియు ఏవిధముగా అవసరపడునో అలాగు కాగితములుగానూ, గుడ్డలుగానూ దొరకును. మరియు సిలికాన్ కార్బైడ్ వాటర్‌ప్రూఫ్ గరుకు కాగితములుకూడ తయారుచేయబడుతున్నవి.

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్.

హెడ్ ఆఫీసు: 52/53, జహంగీర్ స్ట్రీటు, మద్రాసు-1.

టెలిఫోను: 2841 (4 లైనులు) కార్ఖానా: తిరువత్తియూర్.

మద్రాసు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ రాష్ట్రములకు డిస్ట్రిబ్యూటర్స్.

మేనేజర్: ఆర్. సుబ్బారావు & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, "వాణీగార్డ్‌హౌస్", 11/12, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు-1.

ఫోన్: 8590, తంతి: "ABRASIVES"

బ్రాంచి: 141, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్. ఫోన్: 74212. తంతి: "ABRASIVES"

అమెరికా "దురాక్రమణ చర్యలు"

సమితి చర్చించాలని రష్యా ప్రతిపాదన

న్యూయార్క్, ఆగస్టు 22: "ప్రపంచ శాంతికి అమెరికా దురాక్రమణ చర్యలు భంగం కలుగజేసాయి" అని యు-2, గరీ. పి-47 విమానాల ఉదంతాన్ని పేర్కొంటూ సోవియట్ రష్యా ఒక పత్రం ప్రచురించి, ఈ వ్యవహారాన్ని ఐక్యరాజ్య సమితి చర్యసభ్య సమావేశం దృష్టికి తెచ్చింది.

"సోవియట్ యూనియన్‌పై అమెరికా దురాక్రమణ చర్యవల్ల ప్రపంచ శాంతికి ఏర్పడిన విఘాతం" అనే అంశాన్ని మితి సమావేశంలో చర్చించాలని సోవియట్ విదేశీవ్యవహారాల శాఖా మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో ప్రతిపాదించారు.

తన నివేదిక వివరాలను విస్పష్టం చేస్తూ, మే ఒకటవ తారీఖున ఎగిరిన యు-2 గూఢచారి విమానానికి సంబంధించిన "నిజాలను" శ్రీ గ్రోమికో పేర్కొన్నారు. గత శుక్రవారంనాడు యు-2 విమాన పోదకుడు ఫ్రాన్సిస్ పవర్స్‌కు ఒక సోవియట్ న్యాయస్థానం జైలు శిక్ష విధించడం, జూలై 1 వ తేదీనఆర్. పి-47 విమానాన్ని రష్యా కూల్చివేయడం అని కూడా ఆయన నివేదికలో ఉన్నది.

అమృత్‌సర్, ఆగస్టు 22: పంజాబీ సుబా ఉద్యమ సందర్భంలో 148 మంది అకాలీలు నేడు అరెస్టయినారు.

రోజా పుష్ప తైలము

అతిశీఘ్రం, గర్భస్రావం, మలబద్ధకం, హరింధక్కగా విరోధము తగిలి కలిగించును. 15 రు॥ డబ్బీ రు 1-4-0 పోస్టేజి రు 1-0-0 మూ కాతలాగు, కాండక్ట ఉచితం.

పి. కె. పి. అందు కో. ఆయుర్వేద సమాజం పెరిగేపి. పెలు గా శిలా.

పూర్వ, ఆగ్నేయ రైల్వేలు

కలకత్తా సిటీ బుకింగు ఆఫీసుల నుండి ముందుగా రిజర్వు చేసి కొన్న వసతులుగాక 160 కిలోమీటర్లు (100 మైళ్ళు)కు పైన ప్రయాణంచేసే ప్రయాణికులకు అడ్వాన్సు బుకింగువసతిఏర్పాట్లు

1958 ఏప్రిల్ 1 వ తేదినుండి అమలు నందున్న పూర్వరైల్వే కోచింగ్ గైడ్ నెం: 1 నందలి 112 వ పేజీలో 4 గవ నిబంధనయు, ఆగ్నేయరైల్వే గైడ్ నెం. 6 లోని XIV ప్రకరణము, పేజి 277 నందలి "రిజర్వేషన్లు" శీర్షికలోని 2 వ పారగ్రాఫ్‌ను కొంతవరకు సవరిస్తూ, యిందువలన యాత్రికులు ప్రజలకు అనూ కూలంగా రైల్వేల ద్వారా తెలియచర్చునదే మనగా కలకత్తా బుకింగు ఆఫీసుల నుండి అడ్వాన్సుగా బుక్కు చేసుకొనే ప్రతిటిక్కెట్టు దొరుకు వసుల పై పున యిటికిముందలి యీ క్రింద తెలిపిన విధముగా, ప్రయాణికుడు ప్రయాణంచేసే తరిదైన తేదీ స్టాంపువేసి యుండబడును.

తేదీ.....నుండి లభించును

సూపరింటెండెంటు / సిటీబుకింగు ఆఫీసర్ గురు పంతకం.

ప్రయాణము చేయు తేదీలు, సిటీ బుకింగ్ ఆఫీసులనుండి, అడ్వాన్సుగా బుకింగుచేయు టిక్కెట్లకు సాధారణముగా యిచ్చే కాలమునకు దేనూ త్రము హెచ్చుగా నుండరాదు.

టిక్కెట్టుకు వసుల చేసిన తేదీవాడు మాత్రము సదరు టిక్కెట్టు ప్రయాణము చేయుటకు వుపయోగింపవలెను. ప్రయాణము యితర దినములలో చేయుటకై మొదట చేసిన తేదీ మార్పుచేయబడదు.

టిక్కెట్టు పైగు రింపబడినతేదీవాడు ప్రయాణము చేయలేని ప్రయాణికులు, వారు టిక్కెట్టు కొన్న బుకింగుఆఫీసులో సదరు టిక్కెట్టు విలువ తిరుగు జమ పొందుటకై దరఖాస్తు చేయవలెను. ఇట్టి సందర్భములో టిక్కెట్టు ప్రయాణమునకు లభించుచాడు ఆఫీసుపని వేళలలోగా గాని అంతకుముందుగాగాని దాఖలు చేయవలెను. రద్దుచేయుటకగు రుసుము 0-12 సయా పైసలు టిక్కెట్టు విలువలో మినహాయించుకొని మిగత సొమ్ము వాపసు చేయబడును. సరియైన కాలము దాటిపోయిన తరువాతను, మరియు, ఆఫీసు వేళలు దాటిపోయినందునగాని, ఆఫీసు మూసియున్నందున గాని సిటీ బుకింగు ఆఫీసులలో టిక్కెట్లు డిపాజిట్టు లేకున్నచో, సదరు టిక్కెట్లను ప్రయాణము ప్రారంభింపబోవు స్టేషనందు దాఖలు నేసి, రసీదుపుచ్చుకొని, సదరు రసీదు జతపరుస్తూ, చీఫ్‌కమర్షియల్ సూపరింటెండెంటుకు టిక్కెట్ల విలువ తిరుగు జమ యిచ్చుటకై దరఖాస్తు చేయవలెను. ప్రతియొక్క దరఖాస్తు దాని ప్రాధాన్యతను బట్టి గమనింపబడును. రిఫండు యిచ్చే మొత్తము టిక్కెట్టువిలువలో 10% తగ్గించి మిగత మొత్తమే యివ్వబడును.

ఈ యేర్పాటు 1960 సెప్టెంబరు 1 వ తేదీనుండి అమలులోకి వచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు పూర్వరైల్వే | చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు ఆగ్నేయరైల్వే

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Rachakrishna at the Andhra Patrika Press, 6&7 Thambu Chetty Street Madras-1, Editor. S. Sambhu Prasad: Phone. Madras 2344 & 21747, Hyderabad Agcy.

ధరలనుబట్టి వార్తాపత్రికల పుటల నిర్ణయం

సరికొత్త ముసాయిదా పథకం

న్యూఢిల్లీ, ఆగస్టు 22: పుటలనుబట్టి పత్రికలవెల నిర్ణయించే ఒకసవరణ పట్టికను సమాచారశాఖ నేడు ప్రకటించింది. ఇది 20 న. పై. వరకు అమ్మే అన్ని దినపత్రికలకూ వర్తిస్తుంది. వేరే ఇంగ్లీషు వెలకుఅమ్మే పత్రికల అవసరాలు తీర్చేందుకు, ఆదివారం సంచికలకు అదనపు పుటలు ఇవ్వడానికి ప్రత్యేకంగా ఒక పట్టికను తయారుచేశారు.

దీనిపై సెప్టెంబరు 12 లోగా వ్యాఖ్యలు, సలహాలు పంపాలి. వాటిని పరిశీలించాక తుది నిర్ణయాలు చేసి ఉత్తర్వు రూపొందిస్తారు. ఈ పట్టిక ప్రతులను దినపత్రికలకు, ప్రచురణకర్తల సంఘాలకు పంపించారు.

పెడ్యూలు

పార్టు 1

వారంలో ఆరు రోజులు ప్రచురించే దినపత్రికలు

వారంలో ప్రచురించదగు పుటల గరిష్ఠ సంఖ్య

వెల. న. పై. లలో	"ఎ" వర్గం 482 చ. అం. లేదా 482 చ. అం. లకు లోపు. కాని 886 చ. అం. లకు లోపు మాత్రంకాదు	"బి" వర్గం 886 చ. అం. లోపు; కాని 275 చ. అం. లకు లోపుమాత్రం కాదు.	"సి" వర్గం 275 చ. అం. లకు లోపు; కాని 280 చ. అం. లకు లోపు మాత్రంకాదు
8	లేదాఅంతకులోపు 6	8	10
4	12	16	20
5	15	20	25
6	18	24	30
7	24	32	40
8	28	37	46
9	32	42	53
10	36	48	60
11	40	53	66
12	46	61	76
13	50	66	83
14	54	72	90
15	58	77	96
16	62	82	103
17	66	88	110
18	70	93	116
19	74	98	123
20	78	104	130

పార్టు 2

దినపత్రికల ఆదివారం సంచికలు

ఆదివారం సంచికలు ప్రచురించదగు పుటల గరిష్ఠ సంఖ్య

వెల. న. పై. లలో	"ఎ" వర్గం 482 చ. అం. అంతకు లోపు; అయితే 886 చ. అం. లకు తగ్గకుండా	"బి" వర్గం 886 చ. అం. అంతకు లోపు; అయితే 275 చ. అం. లకు తగ్గకుండా	"సి" వర్గం. 275 చ. అం. అంతకులోపు అయితే 280 చ. అం. లకు తగ్గకుండా.
4	అంతకు లోపు 2	3	4
5	3	4	5
6	4	5	7
7	5	7	8
8	6	8	10
9	7	9	12
10	8	11	14
11	9	12	15
12	10	13	17
13	11	15	18
14	12	16	20
15	13	17	22
16	14	19	23
17	15	20	25
18	16	21	27
19	17	23	28
20	18	24	30

[గమనిక: ఏ దినపత్రిక శాలూకు పుట వైశాల్యం అయినా పైన పేర్కొన్న మూడువరాలలోను దేనిక్రిందకూ రాకపోతే, అప్పుడు రెవెనిజస్ట్రారు దానికి పుటల గరిష్ఠసంఖ్య నిర్ణయిస్తారు. అలా నిర్ణయించే పుటదర్శనంలో పార్టు 1, లేదా పార్టు 2, సిటీలో ఏ ఒక్కదాని క్రిందఅయినా ఆది ఎంతవైశాల్యం అక్కడ మించరాదని పార్టుకు కలిగివున్నదో దృష్టిలో వుంచుకుంటారు.]

భద్రాచలం సభలో సూచన

భద్రాచలం, ఆగస్టు 19: భద్రాచలం పౌరులు, పండితులు, ఆగమశాస్త్ర పండితులు, ఆలయఅర్చకులు చిత్రకూటంలో శ్రీ కోటగిరి కొండలరావు అధ్యక్షతన సమావేశమైనారు. ఆగమశాస్త్రపండిట్ అమరవాది చినరామరంగాచార్యులు శ్రీనివాసాచార్యులు, స్థానాచార్యులు, చల్లా కోదండరామయ్య చల్లా కోటేశ్వర శర్మ ఈ సభలో ప్రసంగించారు.

రామాలయపు గర్భాలయం ఎలుకలకు నివాసంగా వుందనీ, దీనితో గోడలు పడిపోతున్నవని, కప్పునీగు కారుతున్నదని, అత్యవసరంగా మరమ్మతులు జరగాలని వీరు తమ ప్రసంగాలలో వివరించారు. దీని పునర్నిర్మాణం జరగనప్పుడు అది పడిపోవచ్చునని మూలవిరాట్లకు, లోపల వుండే అర్చకులకు, భక్తులకు ప్రమాదం సంభవించవచ్చునని అభిప్రాయం ప్రకటించారు. కనక ఆలయ పునర్నిర్మాణ సంఘంవారు తక్షణమే గర్భాలయం పనికి అత్యధిక ప్రాధాన్యమిచ్చిపని ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ కొండలరావు ప్రసంగిస్తూ గర్భాలయ పునర్నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నవారిలో చాలామందికి అదివున్న నిజస్థితి తెలియదన్నారు. దాని పునర్నిర్మాణానికి సమయం వచ్చిందని, దానిని ఆలస్యపరిచితే, పడిపోయే ప్రమాదం కలదని చెప్పారు.

ఈ భావాలతోవున్న తీర్మానాన్ని ఈ సభలో చేశారు. తగిన పరిశీలనకు గాను దీనిని వెంటనే ఆలయ పునర్నిర్మాణ సంఘానికి పంపించారు.

విజయవాడలో ఎమ్యూజ్‌మెంట్ పార్కు

మునిసిపాలిటీ ప్రాంతీయ అధికారిపై కోరు విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 20: "ఈ విషయంలో పురపాలక వ్యవహారాల ప్రాంతీయ ఇన్‌స్పెక్టరు అవలంబించిన తీరు బాధ్యతగల ప్రభుత్వోద్యోగి వర్తించవలసినదిగా లేదు" అని వెరైటీ ఎమ్యూజ్‌మెంటు పార్కు కేసులో జిల్లా మునసబీ తీర్పు చెబుతూ అన్నారు. ఈ పార్కు యజమాని తెచ్చిన కేసును కొట్టివేస్తూ ప్రతివాదికి ఖర్చులు ఇవ్వాలని తీర్పు చెప్పారు.

వెరైటీ ఎమ్యూజ్‌మెంట్‌పార్కు యజమాని శ్రీ ఆర్. రామారావు పురపాలక సంఘంపై వేసిన దావాలో ఇలా పేర్కొన్నారు: ఈ పట్టణంలో వినోద ప్రదర్శనలను నిర్వహించేందుకు 24-8-59 న చలాన్ రసీదులతో సవాలక్ష దరఖాస్తులు పెట్టాడు. స్కిల్డ్ గేమ్స్ యేర్పాటుకు విజయవాడపట్టణ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు అంగీకరించలేదన్న కారణంగా ఎమ్యూజ్‌మెంటు పార్కు నిర్వహణకు లైసెన్సును నిరాకరిస్తూ గత సెప్టెంబర్ 21 తేదీ పురపాలక సంఘంనుండి ఉత్తర్వు వచ్చింది. దీనిపై ఆ మరుసటాడు అప్పీలుచేశారు. గత అక్టోబర్ 18 తేదీ భవననిర్మాణానికి అనుమతి ఇచ్చారు. అప్పుడు అప్పీలు విచారణలోనే ఉంది. 13 తేదీ ఉత్తర్వు ఆధారంగా వాది 17 వ వార్డులో రు 10 వేల ఖర్చుతో ఒక శాశ్వత భవనాన్ని నిర్మించి, డాన్సులు, నాటకాలు మొదలైన వినోద ప్రదర్శనల నిర్వహణకు సిద్ధపడ్డాడు. కళాకారులకు చెప్పి కోతగ్గ మీత్తాల్ను కూడ నెల్లించాడు. కట్టిన నిర్మాణం పి. పి. ఆర్. చట్టం ప్రకారమే సాగింది. పార్కు నిర్మాణానికి అనుమతి యివ్వడంవల్ల, అప్పటికి విచారణలోని తన అప్పీలును కూడా పరిశీలించి అనుమతి యిచ్చినారని భావించేందుకు ఆస్కారం చిక్కింది. పి. పి. ఆర్. చట్టంప్రకారం వినోద ప్రదర్శనలను నిర్వహించే హక్కుంది. 1959 డిశంబరు 21 న మద్రాసుప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు 6775 ప్రకారం స్కిల్డ్ గేమ్స్‌కుఎలాంటి అభ్యంతరాలను లెక్కపెట్టనక్కరలేదు. భవన నిర్మాణానికి యిచ్చిన అనుమతిలో పేర్కొన్న నిబంధనలు చట్టవిరుద్ధం. భవన నిర్మాణానికి అనుమతి యివ్వడం లైసెన్సు ఈయడంతో సమానమే. ఇందువల్ల వాది తలపెట్టిన చట్టబద్ధమైన చర్యలలో పురపాలక సంఘం కమీషనరుగాని, మరొకరుగాని జోక్యం చేసికోవకుండా ఉండక్కర్లేదని వాది కోరాడు.

పురపాలక సంఘం తరఫున యిలా వాదించారు: భవననిర్మాణానికి అనుమతించడం పార్కు నిర్వహణకు యిచ్చే లైసెన్సులో ఏమాత్రమని చెప్పడం సరి కాదు. ఇచ్చిన లైసెన్సు భవన నిర్మాణానికేగాని పార్కు నిర్వహణకు కాదు. ఇందువల్ల వాదానికి అట్టిపేస్తూ, ఖర్చులు యిప్పించాలి.

దీనిపై న్యాయమూర్తి ఇలా తీర్పు చెప్పారు: "చట్టంప్రకారం రుసుమును అంగీకరిస్తే, లైసెన్సు యిల్వాలనే నిబంధన ఏమీలేదు. అదేవిధంగా ఎమ్యూజ్‌మెంట్ పార్కు నిర్వహణ నిమిత్తం భవననిర్మాణానికి అనుమతి యివ్వడంలో పి. పి. ఆర్. చట్టం ప్రకారం లైసెన్సు యివ్వాలనికూడా లేదు. భవననిర్మాణం పూర్తిఅయ్యాక, ఈ చట్టం 7 వ సెక్షన్ నిబంధనలోని షరతులను అమలుచేసింది లేనిదీ పరిశీలించవలసివుంది. భవననిర్మాణానికిచ్చే లైసెన్సుకు, పార్కు నిర్వహణకిచ్చే లైసెన్సుకు ఎలాంటి సంబంధమూ లేదు. ఇందుచేత భవననిర్మాణానికిచ్చిన అనుమతిని పార్కు నిర్వహణకిచ్చిన దానిగా పరిగణించే వీలులేదు.

మరో ముఖ్యమైన విషయం ఏమంటే-వాది చెప్పినదంతా సరియైనదే అని లెక్కకట్టినా, వాదికి యీ దావాలో కలిగేలాభం ఏమీలేదు. దీనికి కారణం వాది మూడు నెలలపాటు లైసెన్సును మాత్రమే కోరాడు. ఒకవేళ భవననిర్మాణానికిచ్చిన అనుమతిని పార్కు నిర్వహణకు యిచ్చిన దానిగా లెక్కకట్టినా, దానికి పరిమితి ఆరునెలలే. ఈ రెండుగడువులూ పూర్తి అయిపోయాయి. భవనం శాశ్వతమైనదే కనుక వాదికి సంవత్సరంపాటు లైసెన్సు యిస్తే యివ్వచ్చు కాని వాది ఏడాది పాటు లైసెన్సుకు దరఖాస్తు పెట్టలేదు. దరఖాస్తులో కోరిన మేరకు పి. పి. ఆర్. చట్టం ప్రకారం లైసెన్సు యివ్వమని కమీషనరును ఆదేశిస్తూ కోర్టునుండి వాది ఇంజంక్షన్ పొందవచ్చు. కాని వాది కోరు స్కిల్డ్ గేమ్స్ నిర్వహణను మానివేయదలిచినట్లు తన రెండవ దరఖాస్తులో పేర్కొన్నాడు. కాని కోర్టు యిచ్చిన తాత్కాలిక ఇంజంక్షన్‌ను అడ్డుగా పెట్టుకొని, వాది ఈ ఆటలను నిర్వహిస్తున్నాడు. ఈ ఆటల నిర్వహణకు కూడా అనుమతి యివ్వాలని యీ దావాలో కోరాడు. కాని ఏవిధంగా చూసినా, ఎమ్యూజ్‌మెంట్ పార్కు నిర్వహణలో జోక్యం కల్పించుకోకూడదని కమీషనరును ఆదేశిస్తూ శాశ్వత ఇంజంక్షన్‌ను యిచ్చే వీలులేదు. వాది తన రక్షణకు సంబంధించి వ్యవధిని విమీనూచించలేదు. పి. పి. ఆర్. చట్టం ప్రకారం శాశ్వత లైసెన్సు యిచ్చే పాపకాశంలేదు. ఈ దృష్ట్యా అయినా యీ దావా పోవలసిందే.

పై తీర్పు ఉన్న పరిస్థితి ఇది.

యీ కారణాలవల్ల దావాను కొట్టివేస్తూ ప్రతివాదికి ఖర్చుల నిచ్చుకోవలసినదిగా తీర్పుయిచ్చారు.

వాది తరఫున శ్రీ హెచ్. ఎ. పి. శాస్త్రి, పురపాలక సంఘం తరఫున శ్రీ పాటిబండ సుందరరావు వాదించారు.

ఈతీర్పుపై వెరైటీఎమ్యూజ్‌మెంట్ పార్కు యజమాని అప్పీలుచేశారు.

7 ఆఫ్రికా దేశాలకు సమితి సభ్యత్వం

సమితి కార్యాలయం, ఆగస్టు 22: సమితి సభ్యత్వాన్ని అర్థిస్తూ ఆఫ్రికాలో కొత్తగా స్వతంత్రమైన దేశాలు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించటానికి భద్రతామండలి రేపు సమావేశం అవుతున్నది.

ఆఫ్రికాలోని 7 దేశాల దరఖాస్తులను భద్రతామండలి పరిశీలిస్తుంది. అవి దహోమీ, సైగర్, ఎగువ వోల్టా, ఐవరీ కోస్ట్, కాంగోరిపబ్లిక్ (మాజీ ఫ్రెంచి) గాబన్, చాడ్, భద్రతామండలి ఈ దరఖాస్తులను ఆమోదించటం లాంఛనమాత్రమైన పని.

1980 నాటికి భారత జాతి అభివృద్ధి

బెంగుళూరు, ఆగస్టు 20: "వ్యక్తులకు వలెనే జాతులకు కూడా పరిణతి స్థితి రావాలంటే 30 సంవత్సరాల వ్యవధి అవసరంగా కావాలి. 1980 నాటికి భారతదేశం ఈస్థితికివస్తుంది" అని ప్రణాళికలసంఘం సలహాదారు శ్రీ ఎస్. వి. రామమూర్తి నేడిచ్చట చెప్పారు. తృతీయప్రణాళిక బయప్రదమైతే, భారతదేశంలో ప్రధాని కాబద్ధమైన అభివృద్ధికి కృషి జయప్రదమైనట్లే నన్నారు.

ప్రణాళికలసేవి నియంతృత్వదేశాలకు మాత్రమే తగునని రాజాజీ చెప్పడాన్ని గురించి ప్రశ్నించగా, ప్రణాళికాబద్ధమైన కృషి అనే లక్ష్యం కొట్టవచ్చినదని, అయితే దాని జయాపజయాలు అది అమలుజరిగే తీరునుబట్టి నిర్ణయం కాగలవన్నారు: అమెరికా, రష్యాలు కూడా ప్రణాళికలద్వారా పైకివచ్చినవన్నారు. 1967 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థకు స్వయం పోషణశక్తి సమకూరగలదని, ఆ తరువాత స్వయం పోషకత్వం సిద్ధించగలదని చెప్పారు.

(స్వ. వి.)

కాంగోకు కమ్యూనిస్టు రాజ్యాల నిపుణులు

ఐక్యరాజ్య సమితి, న్యూయార్క్, ఆగస్టు 22: కాంగోపై భద్రతామండలిలో ఎట్టి తీర్మానం చెయ్యకుండా సుదీర్ఘ చర్చ జరపడం సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్, కాంగో ప్రభుత్వం ప్రదర్శించిన సమాధాన శైలికి నిదర్శనమని పరిశీలకులు అంటున్నారు.

భద్రతామండలి తీర్మానాలు అమలుపరచేందుకు కాంగోలో సైనిక బృందాన్ని నియమించాలని కాంగో ప్రభుత్వ ప్రతిపాదనను హామర్‌షెల్డ్ ఆమోదించక పోయినటికీ న్యూయార్క్‌లో ప్రధానంగా అప్పుడప్పుడు కాంగోలో సమావేశం కావడానికి వీలుగా సలహా మండలిని నియమించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కాంగో సమితి ప్రతినిధులను నియమించే ప్రతిపాదనను కమ్యూనిస్టు రాజ్యాల వారికి ప్రాతినిధ్యం యివ్వడానికి ప్రయత్నించగలనని హామీ ఇచ్చారు.

శ్రీ హామర్‌షెల్డ్ ఇటీవలి ఆఫ్రికా ప్రతినిధి శ్రీ హెచ్. కాయ్ పూర్తిగా బలపరిచారు.